# జగనాసుర వధ



## ఇక 30 రోజులే!

- ముహూర్తం: మే 13 తేదీ
- సమయం: ఉదయం 7 గంటల నుంచి
  సాయంత్రం 5 గంటల వరకు
- వేదిక: అన్ని పోలింగ్ స్టేషన్లు
- పేదల బతుకు నాశనం చేసిన...
- ప్రజల జీవితాలు ఛిద్రం చేసిన....
- తప్పుడు హామీలతో మోసం చేసిన....
- యువత భవిష్యత్ నాశనం చేసిన....
- అన్ని వర్గాలను అంధకారంలోకి నెట్టేసిన..
- అవినీతి, అసమర్థ, అరాచక, దోపిడీ,
  విధ్వంస పాలనకు ముగింపు పలుకుదాం.
- మీ ఓటుతో వేటు వేసి
  జగనాసుర వధ చేద్దాం.
- చీకట్లు తరిమేద్దాం.....
  ధర్మాన్ని గెలిపిద్దాం..
  రాష్ట్రాన్ని నిలబెడదాం.

గుర్తుపెట్టుకోండి

## ఇక 30 రోజులే!!

**జై ఆంధ్ర ప్రదేశ్.... జయహో ఆంధ్ర ప్రదేశ్**



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


చంద్రబాబు పిలుపునకు అద్భుత స్పందన
- టీడీపీ ఫర్ ఆంధ్ర వెబ్‌సైట్ ద్వారా పెద్దఎత్తున విరాళాలు

3

మరో విడత చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం
- 16, 17 తేదీల్లో జంటగా ప్రచారం

3

ఎన్నికల వ్యూహరచనకు రాష్ట్రస్థాయి కమిటీ
- కూటమి అగ్రనేతల సమావేశంలో నిర్ణయం

9

నేడు నిజం గెలవాలి ముగింపు సభ
- చంద్రగిరిలో ప్రారంభం, తిరువూరులో ముగింపు

8

లోకేష్ ఫోన్ హ్యాకింగ్‌కు ప్రయత్నం
- అలర్ట్ మెసేజ్ పంపిన ఆపిల్ సంస్థ

3

ఫోన్ ట్యాపింగ్ తీవ్రనేరం
- బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు

11

జగన్ ఆదేశాలతోనే ఫోన్ల ట్యాపింగ్
- మాజీమంత్రి దేవినేని ఆరోపణ

11

జగన్‌రెడ్డి హామీలు- ముఖ్యమంత్రి మోసాలు
ఉమ్మడి క్రిష్ణా జిల్లాను కష్టాల్లో ముంచాడు

- వివరాలు 13 పేజీలో..

## ఇక 30 రోజులే!

# ప్రజలు ఆలోచించాలి!!

- విధ్వంసం కావాలా? అభివృద్ధి కావాలా?
- ముఖ్యమంత్రీ.. రాజధాని ఎక్కడ?
- మహిళలకు పెద్దపీట వేసింది దేశంలోనే మొదటిగా తెలుగుదేశం
- జగన్ దెబ్బకు ఎక్కువగా బలైంది దళితులే
- పట్టిసీమనూ పక్కనపెట్టిన దుర్మార్గుడు జగన్
- వాలంటీర్లూ, రాజీనామా చేయొద్దు.. నష్టపోతారు
- అధికారంలోకి వచ్చాక రెండో సంతకం జాబ్ క్యాలెండర్‌పైనే
- కుట్రతో కూడిన జగన్ భూరక్షణ చట్టాన్ని రద్దు చేస్తా
- కొల్లూరు ప్రజాగళం సభలో చంద్రబాబు
- పోటెత్తిన అశేష జనం

2



82 కౌంట్‌డౌన్ కామెంట్రీ



మేనిఫెస్టో పేరుచెప్పి -2014లోనే ఇదే చంద్రబాబు, ఇదే దత్తపుత్రుడు, ఇదే మోదీ రంగు కాగితాలిచ్చారంటూ కొత్త నాటకానికి తెరలేపాడు జగన్. 99శాతం హామీలు నెరవేర్చేశానంటూ పచ్చి అబద్ధాలనే పదేపదే ప్రచారం చేయడం జగన్‌కే చెల్లింది.

కమలానికి అంటకాగె
అవసరమై.. జలగొక్కడు!
సమయానికి బురదజల్లె
నవరసాల బుడబుక్కడు!!

పోలవరం, పట్టిసీమ
పండబెట్టె జలగొక్కడు!
నిరుపేదలనుద్ధరించ
తగుదునంటు బుడబుక్కడు!!

దళితులను, బీసీలను
అణగదొక్కె జలగొక్కడు!
గతంమీద ముసుగేసి
ఓటడుగుతు.. బుడబుక్కడు!!

తనువంతా అబద్ధాలు
నింపుకున్న జలగొక్కడు!
తనివితీర జనంమీద
వెదజల్లుతు బుడబుక్కడు!!

-మహాదేవ

## వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసేది చంద్రబాబే



వినుకొండ నియోజకవర్గ పర్యటనలో భువనేశ్వరి ఉద్ఘాటన

6

## పేదరికంలేని మంగళగిరి నా సంకల్పం... సాధించి తీరుతా!

- రచ్చబండ సభల్లో యువనేత లోకేష్



- వివరాలు 7 పేజీలో..

## జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



- వివరాలు 3 పేజీలో..



## పేదల ద్రోహి జలగన్న... పేదల పెన్నిధి చంద్రన్న

- పండుగ కానుకలు రద్దు చేసి పేదల సంతోషాలు కాలరాశాడు
- విషపూరిత మద్యం పోసి 30 వేల మాంగల్యాలు తెంచారు
- రేషన్ సరుకులు కోతకోసి బియ్యం విదేశాలకు తరలించాడు
- నరేగాలో దొంగ మస్టర్లు వేసి నిధుల్ని వైకాపా రాబంధులకు దోచిపెట్టారు
- తన దుష్ట లక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెపుతున్నారు

- గురజాల

# రాష్ట్ర పునర్నిర్మాణమే చంద్రబాబు విధానం!

- అందుకు జగనాసుర వధే నినాదం
- 5 కోట్ల ప్రజల ఉజ్వల భవితే అజెండా
- మెరుగైన సంక్షేమం, పరుగులిడే అభివృద్ధే లక్ష్యం
- 2014-19లో చేసిన పనులే సాక్ష్యం

6

- జగన్ చీకటి అధ్యాయానికి చరమగీతమే తొలి అడుగు
- కూటమి ప్రభుత్వం కోసం ఆతృతతో ప్రజలు
- తీవ్ర నైరాశ్యంలో జగన్ శిబిరం
- విష ప్రచారంతో దిగజారుడు రాజకీయం

చైతన్యరథం

# ఇక 30 రోజులే! ప్రజలు ఆలోచించాలి!!



కొల్లూరు (చైతన్య రథం): సంక్షేమం కావాలా.. సంక్షోభం కావాలా? విధ్వంసం కావాలా? వికాశం కావాలా? ప్రజలు తేల్చుకోవాల్సిన తరుణం ఆసన్న మైందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపు నిచ్చారు. నవ్యాంధ్ర-గత టీడీపీ హయాంలో ఎలావుం దో, ఇప్పుడెలా ఉందో చర్చించండి. రచ్చబండ, కాలనీలు,కిరాణాషాప్, పాన్‌షాప్, హోటళ్ల, బస్సులు.. వీలైనచోట చర్చించి నిర్ణయం తీసుకోండి. ఎన్నికలకు సమయం 30రోజులే ఉంది. మే 13న పోలింగ్ స్టేషన్ కు వెళ్లేముందూ విజ్ఞతతో ఆలోచించండి.సంక్షేమమా? సంక్షోభమా? నిర్ణయించుకోవాల్సింది మీరే' అని చంద్ర బాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాగళం ఎన్ని కల ప్రచార సభల్లో భాగంగా శుక్రవారం కొల్లూరులో భారీఎత్తున నిర్వహించిన సభలో పోటెత్తిన జనాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జగన్ విధ్వంస పాలనపై ధ్వజమెత్తుతూ -ముఖ్యమంత్రీ రాష్ట్రానికి రాజధాని ఎక్కడ? అంటూ నిలదీశారు. రోడ్లపై మట్టిపోసి గోతుల ను కూడా పూడ్చలేని జగన్, మూడు రాజధానాలు కడతాడా? అతనికి సాధ్యమేనా? అని బాబు ప్రశ్నిం చారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవంతో అమరావతి రాజధాని నిర్మాణానికి పిలుపునిస్తే -29 వేల మంది రైతులు ల్యాండు పూలింగులో 35వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చిన విషయాన్ని బాబు గుర్తు చేశారు. ఇది ప్రపంచంలో ఎక్కడా జరగని అద్భుత మని, అమరావతిని ఆమోదిస్తామని ఎన్నికల ముందు చెప్పిన జగన్..అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానుల నాటకంతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి మొండెం ఉంచి తల తీసేసిన దుర్మార్గుడికి ఓటు వేస్తారా? అని ప్రజలను ప్రశ్నించారు. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తైవుం టే.. దేశంలో మహానగరాలను తలదన్నే అవకాశాలు, సౌకర్యాలు, అభివృద్ధి అందుబాటులోకి వచ్చి ఉండేదన్నారు.

### టీడీపీ.. మహిళా పక్షపాతి

దేశంలోనే మొదటిగా మహిళలకు పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీయేనని చంద్రబాబు అన్నారు. టీడీపీ అంటేనే మహిళా పక్షపాతి అంటూ, మహిళాభ్యున్నతికి, మహిళల ఆర్థికోన్నతికి ఇతోధిక కృషిచేసిన పార్టీ తెదేపా అన్నారు. ఆస్తిలో సమాన హక్కు, రాజకీయ రిజర్వేషన్లు, మహిళా వర్శిటీల ఏర్పాటు, నాయకత్వ లక్షణాలు నేర్పిన డ్వాక్రా సంఘాలు.. ఇలా ఎన్నో పథ కాలతో రాష్ట్ర మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించ గలిగామన్నారు. పల్లె మహిళలను ప్రపంచంతో అను సంధానించిన ఘనతా టీడీపీదేనన్నారు. మహిళలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సూపర్ సిక్స్‌లో సింహభాగం వాళ్లకే ఇచ్చామని చంద్రబాబు వివరిం చారు. ఒక ఆడబిడ్డకు నెలకు రూ.1500 చొప్పున ఎంతమంది ఉంటే అందరికీ ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక్కో బిడ్డకు రూ.15000 చొప్పున ఎంతమంది విద్యార్థులుంటే అందరికీ ఇస్తామన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికి కుళాయి నీళ్లు, వికలాంగులకు రూ.6వేలు పింఛను, పింఛనుదారులకు రూ.4వేల పింఛను ఏప్రిల్ నుంచి ఇస్తామన్నారు. సంపదను సృష్టించి సంక్షేమ పథకాలు చేపట్టి పేదలకు పంచడం తమ అభిమతమ న్నారు. వనరులను దిగమింగి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి రాష్ట్రానికి, రాష్ట్ర మహిళలకు భవిష్యత్ లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అని చంద్రబాబు తూర్పారబట్టారు.

- విధ్వంసం కావాలా? అభివృద్ధి కావాలా?
- ముఖ్యమంత్రీ.. రాజధాని ఎక్కడ?
- మహిళలకు పెద్దపీట వేసింది దేశంలోనే మొదటిగా తెలుగుదేశం
- జగన్ దెబ్బకు ఎక్కువగా బలైంది దళితులే
- పట్టిసీమనూ పక్కనపెట్టిన దుర్మార్గుడు జగన్
- వాలంటీర్లూ, రాజీనామా చేయొద్దు.. నష్టపోతారు
- అధికారంలోకి వచ్చాక రెండో సంతకం జాబ్ క్యాలెండర్‌పైనే
- కుట్రతో కూడిన జగన్ భూరక్షణ చట్టాన్ని రద్దు చేస్తా
- కొల్లూరు ప్రజాగళం సభలో చంద్రబాబు
- పోటెత్తిన అశేష జనం



### దళిత పథకాలకు జగన్ పేరా?

జగన్ దెబ్బకు ఎక్కువ బలైపోయింది దళితులేనని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. నా ఎస్సీలంటూ నే దళితులను ఊచకోత కోశాడన్నారు. రూ.25వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు మళ్లించాడు. మాస్క్ పెట్టుకో లేదని విక్రమ్‌ను, మాస్కులు అడిగాడని వైద్యుడిని చంపేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి డోర్ డెలివరీ ఇచ్చిన ఎమ్మెల్సీని పక్కన తిప్పుకుంటు న్నాడు. ఎస్సీల అభ్యున్నతికి తెదేపా ప్రవేశపెట్టిన 27 పథకాలనూ నిర్దాక్షిణ్యంగా రద్దు చేశాడు. విదేశీ విద్యా పథకాన్ని ప్రవేశపెడితే.. దానికి అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరు తగిలించుకున్నాడు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల నూ నిర్లక్ష్యం చేసిన దళిత ద్రోహి జగన్‌కు ఏ దళితు డైనా ఓటేస్తారా? అని బాబు ప్రశ్నించారు. ఐదేళ్లుగా ప్యాలెస్ దాటి బయటకు రాని జగన్, ఇప్పుడు ఎన్నికల సభలకు వస్తూ విధ్వంసాన్నే సృష్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కోసం పచ్చని చెట్లను నరికేస్తున్న వైసీపీ నైజాన్ని అర్థం చేసుకొమ్మని బాబువిజ్ఞప్తి చేశారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్‌ను కలిసే అవకాశం మంత్రు లకే లేదని, ఇక ప్రజలు ఎలా కలుస్తారని ప్రశ్నించారు. ప్రజలతో మమేకం అంటూ జగన్ ఎన్నికల నాటకాలు ఆడుతున్నాడని దుయ్యబట్టారు. తాను అధికారంలో ఉండగా-పేద ప్రజల కోసం ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉండేవన్నారు. జనసేన అధినేత పవన్‌తో కలిసి ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్వహించిన ప్రజాగళంతో గోదావరి గర్జించిందని, జీవితంలో గొప్ప అనుభూతి కలిగిందన్నారు. ఇటు కరువు అటు తుపాన్లతో రాష్ట్ర రైతాంగం అతలాకుతలమైతే-ఐదేళ్లలో ఒక్కసారైనా జగన్ రైతులను కలిశాడా అని చంద్రబాబు ప్రశ్నిం చారు. అసమర్థ ముఖ్యమంత్రి నిర్వాకం వలన రైతన్న లు ఎంత నష్టపోయారో చూస్తున్నానన్నారు. కష్టాల్లో వున్న రైతన్నలను కలిసి సమస్యలపై ముఖ్యమంత్రిని నిలదీస్తే.. కనీసం స్పందించని వ్యక్తులు మనకు అవసరమా? అని బాబు ప్రశ్నించారు. ఐదేళ్లలో ఐదు సార్లైనా రైతు పొలాల్లోకి దిగని జగన్, ఎన్నికల సమయంలో మొసలి కన్నీరు కారుస్తున్నాడని దుయ్య బట్టారు. సూపర్ సిక్స్‌లో భాగంగా రైతులకు ఏడాదికి రూ.20వేలు పంట పెట్టుబడి ఇవ్వనున్నామని చంద్ర బాబు ప్రకటించారు.

### పట్టిసీమనూ వదలని దుర్మార్గుడు..

ప్రజావేదికతో మొదలు పెట్టిన విధ్వంసం పట్టిసీమ దాకా ఆపలేదని జగన్‌పై చంద్రబాబు నిప్పులు కురిపిం చారు. మొదటి పంటకే నీళ్లందని కృష్ణా డెల్టా పరిస్థితిని పట్టిసీమ పూర్తిచేసి చక్కదిద్దితే.. తెదేపాపై కక్షతో ఆపేశాడని దుయ్యబట్టారు. అప్పట్లో 13లక్షల ఎకరా లకు నీరందించామని గుర్తు చేశారు. పోలవరం పూర్తిచేసి నదులను అనుసంధానిస్తే -గుంటూరుకు సమృద్ధిగా సాగునీరు అందించొచ్చన్నారు. 2020 లక్ష్యంతో పనులను పరిగెత్తించి 72 శాతం పోలవరం పూర్తిచేస్తే.. బహుళ ప్రాజెక్టును గోదాట్లో ముంచేసిన జగన్‌ను రాష్ట్ర ప్రజలు క్షమించరన్నారు.

### వాలంటీర్లూ.. రాజీనామా చేయొద్దు

వాలంటీర్ జీవితాలతో జగన్ ఆటాడుతున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఉద్యోగం కోసం మీ ఉద్యోగాలు వదులుకుంటే తీవ్రంగా నష్టపోతారని హితవు పలికారు. వాలంటీర్ వ్యవస్థను రద్దు చేసేది లేదని, నెలకు రూ.10వేల జీతంతో ప్రజా సేవకులను గౌరవించుకుంటామని హామీ ఇచ్చారు. డబ్బులు చేతిలోపెట్టి రాజీనామాలు చేయమని వైకాపా బెదిరిస్తే బెదిరిపోవద్దని ధైర్యం చెప్పారు. అలాగే, పోలీసులకు జీతాలు సరిగ్గా రావడం లేదు. పీఆర్సీ, పీఎఫ్, డీఏలు లేవు. బకాయిలు ఇవ్వడం లేదు. నిన్న విశాఖలో కానిస్టేబుల్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది ప్రభుత్వ హత్య కాదా? అని నిలదీశారు. అధికారంలోకి రాగానే పోలీసుల సమస్యలను పరిష్కరించి ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

### మలి సంతకం జాబ్ క్యాలెండర్‌పైనే..

రాష్ట్రాభివృద్ధికి బెస్ట్ డ్రైవర్‌గా యువతను సేఫ్‌గా తీసుకెళ్లే బాధ్యత తనదేనని చంద్రబాబు హామీ ఇచ్చారు. మొదటి సంతకం డీఎస్సీపై పెడతానని ఇప్పటికే హామీ ఇచ్చానని, రెండో సంతకం జాబ్ క్యాలెండర్‌పై పెడతానని చంద్రబాబు ప్రకటించారు. 25 లక్షల ఉద్యోగాల కల్పనకు కంకణం కట్టుకున్నామని, ఈలోగా నిరుద్యోగ భృతిగా నెలకు రూ.3వేలు అందిస్తామని హామీ ఇచ్చారు.

### కుట్రతో కూడిన జగన్ భూరక్షణ చట్టాన్ని రద్దు చేస్తా

రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్న జగన్, ప్రయివేట్ ఆస్తులనూ లాక్కోడానికి కుట్రతో భూరక్షణ చట్టాన్ని తెచ్చాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దురుద్దేశంతో తెచ్చిన చట్టాన్ని అధికారంలోకి రాగానే రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాగానే ఏపీ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ రద్దు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. మీ భూమికి రక్షణగా నేనుంటానని బాబు హామీ ఇచ్చారు.

### దోచుకున్నవాళ్లను ట్రాన్స్‌ఫర్ చేశాడు

ఒకచోట దోచుకున్న వైసీపీ ఎమ్మెల్యేలను గ్రాఫ్ పడిపోయిందని చెప్పి వేరే ప్రాంతాలను ట్రాన్స్‌ఫర్ చేసిన జగన్‌ను ఏమనాలి? అని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని దోచుకున్న మేరుగ నాగార్జునను సంతనూతలపాడు పంపారని, ఇప్పుడు వేమూరుకు దండుపాళ్యం బ్యాచ్ దిగుతుందని చంద్రబాబు దుయ్యబట్టారు. 'జగన్ గ్రాఫ్ కూడా పడిపోయింది. ఆయనను ఎక్కడకు పంపుదాం' అని చంద్రబాబు ఛలోక్తి విసిరారు. నియోజకవర్గ అభివృద్ధికి పూచీ ఉంటానని చెబుతూ.. సముద్రం బ్యాక్‌వాటర్‌తో ఉప్పుదేరుతున్న భూములను -చెక్‌డ్యాంల నిర్మాణంతో ఆదుకుంటానన్నారు. రూ.50 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసినా జగన్ చేపట్టలేని పోతర్లంక ఎత్తిపోతల పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. దళిత కాలనీల్లో రోడ్లు వేయించిన ఘనత ఆనంద్ బాబుదని అంటూ, నియోజకవర్గ అభివృద్ధి కావాలంటే దుర్మార్గులను ఇంటికి పంపాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### వైనాట్ పులివెందుల?

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 400 సీట్లు గెలవబోతుంది. ఏపీలో 150కి పైగా సీట్లు రావాలి. అందుకే వైనాట్ పులివెందుల అంటున్నాం. బాబాయ్‌ని గొడ్డలి వేసినందుకు జగన్‌కు ఓటు వేయాలా? 25కి 25 ఎంపీలు ఎన్డీఏనే గెలవాలి. నీతి నిజాయితీకి చిరునామాగా ఉన్న కృష్ణప్రసాద్‌ని ఎంపీగా గెలిపించాలి. ఐదోసారి ఆనంద్ బాబు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారు. కూటమి అభ్యర్థులను గెలిపించి -నియోజకవర్గ ప్రగతికి బాటలు వేయాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెదేపా గూటికి క్రిస్టియానా



గుంటూరు జిల్లాలో పాలకపక్షం వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ క్రిస్టియానా వైసీపీని వీడి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం సభలోనే క్రిస్టియానాతోపాటు సురేష్, కుర్రా నాగమల్లేశ్వరిలను పార్టీలోకి చంద్రబాబు మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. పార్టీ కండువాలు కప్పి తెదేపాలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లా డుతూ-సైకో జగన్ అవమానాలు భరించలేక జడ్పీ ఛైర్మన్ క్రిస్టియానా, సురేష్, కుర్రా నాగమల్లేశ్వరిలు టీడీపీలో చేరినందుకు స్వాగతం పలుకుతున్నానన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా అభ్యర్థులను గెలిపించుకుంటామని ఘంటాపదంగా చెబుతున్నా రు. నెత్తిన పెట్టుకున్న కుంపటిని దించాలని, రాక్షస ప్రభుత్వాన్ని దింపాలని ఇప్పటికే నిశ్చయించుకున్నారు. వైసీపీలో కొంత మంది మంచోళ్లు, కొంతమంది రౌడీలు ఉన్నారు. రౌడీలు మనకొద్దు,రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అనుకున్న మంచోళ్లే మనకు కావాలి. ప్రజాగళం సభకు ప్రజలు స్వచ్ఛంధంగా వచ్చారు. కాని జగన్ సభలకు రూ.20కోట్లు ఖర్చు, 1500బస్సుల, బిర్యానీ ప్యాకెట్లు, క్వార్టర్ బాటిల్ పంచుతున్నా తుస్సుమంటున్నాయి. అది జగన్ 'సిద్ధం'.. మనది నిజమైన 'ప్రజాగళం' అని చంద్రబాబు చమత్కరించారు.

## మరో విడత చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం

- 16, 17 తేదీల్లో జంటగా ప్రచారం
- విజయనగరం, నెల్లిమర్ల, పెదన, మచిలీపట్నంలో అగ్రనేతల సభలు
- నేడు తాడికొండ, ప్రత్తిపాడులో చంద్రబాబు ప్రజాగళం సభలు
- రేపు పాయకరావుపేట, చోడవరం, గాజువాకలో..

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ ఇటీవల రెండ్రోజులు ఉమ్మడి ప్రచారంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. తణుకు, నిడదవోలు, పి.గన్నవరం, అమలాపురంలో వీరిద్దరూ పాల్గొన్న సభలకు విశేష స్పందన లభించింది. అదే ఉత్సాహంతో మరో విడత ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఇరువురు కలిసి ప్రచారం చేసేందుకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16న విజయనగరం, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో చంద్రబాబు, పవన్ రోడ్ షోల్లో పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభకు హాజరవుతారు. 17న పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో ఉమ్మడి సభలు నిర్వహిస్తారు. కాగా, చంద్రబాబు శుక్రవారం వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో ప్రజాగళం యాత్ర చేపట్టారు. శనివారం తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ప్రజాగళం కొనసాగిస్తారు. ఈ నెల 14న పాయకరావు పేట, చోడవరం, గాజువాక... 15న రాజాం, పలాస, టెక్కలిలో ప్రజాగళం సభలకు హాజరవుతారు. మరోవైపు పవన్ కల్యాణ్ 16 వరకు సొంత నియోజకవర్గం పిఠాపురంలో ప్రచారం సాగించే అవకాశాలున్నాయి.

## లోకేష్ ఫోన్ హ్యాకింగ్‌కు ప్రయత్నం

### అలర్ట్ మెసేజ్ పంపిన ఆపిల్ సంస్థ

అమరావతి: ఇటీవల కాలంలో భారత్ లో ప్రముఖుల ఐఫోన్లలో స్పైవేర్లు చొప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆపిల్ సంస్థ అలర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కూడా ఆపిల్ నుంచి ఈ తరహా అలర్ట్ మెసేజ్ వచ్చింది. నారా లోకేష్ ఫోన్‌ను ట్యాపింగ్ చేసేందుకు, హ్యాకింగ్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు గుర్తించామని ఆపిల్ సెక్యూరిటీ అలర్ట్ పంపింది. లోకేష్ ఈ మేరకు ఫోన్ భద్రత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. ఈ విషయాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇది వైసీపీ పనే అని మండిపడుతున్నారు. లోకేష్ ఫోన్‌ను వైసీపీ ప్రభుత్వమే ట్యాపింగ్ చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడుతున్నారు.

## 16 లోగా కేసుల వివరాలు ఇవ్వండి డీజీపీకి హైకోర్టు ఆదేశం

- చంద్రబాబు, టీడీపీ నేతల పిటిషన్లపై విచారణ
- తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా



అమరావతి: ప్రజా ప్రతినిధు లపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడం పట్ల ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 16లోగా కేసుల వివరాలను ఇవ్వాలని డీజీపీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు, పార్టీ నేతలు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నారాయణ, అయ్యన్నపాత్రుడుపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. మార్చి ఒకటో తేదీన డీజీపీకి లేఖ రాసినప్పటికీ ఈరోజు వరకు వివరాలు ఇవ్వకపోవడంపై సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యం తరం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై కేసులకు సంబంధించి ఇంతవరకు వివరాలు ఇవ్వలేదని కోర్టు దృష్టికి శ్రీనివాస్ తీసుకొచ్చారు. ఎన్నికల నామినేషన్ పత్రాల దాఖలు సమయంలో తమపై ఉన్న కేసుల వివరాలను కూడా అభ్యర్థులు అందజేయాల్సి ఉంది. వారిచ్చే సమాచారంలో ఏ ఒక్కటి మిస్ అయినా వారిపై అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఇదే విషయాన్ని న్యాయవాదులు దమ్మాలపాటి, ఉమేష్ చంద్ర, వివి సతీష్ పేర్కొన్నారు. ఆ వివరాలు పేర్కొనకపోతే నామినేషన్లు తిరస్కరించే అవ కాశం ఉందని కోర్టుకు లాయర్లు వివరించారు. ఈ సమాచారం మొత్తాన్ని ఇవ్వాలంటే ఎలా సాధ్యమవుతుందని, డీజీపీ కార్యాలయానికి ఇబ్బంది అవుతుందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. గతంలో రఘురామకృష్ణ రాజుపై ఉన్న కేసుల వివరాలను డీజీపీనే ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా లాయర్ ఉమేష్ చంద్ర గుర్తుచేశారు. కేసుల వివరాలు ఇవ్వ డానికి ఉన్న ఇబ్బందులు ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. అవసర మైతే నలుగురు అధికారులను నియమించి వెంటనే కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డీజీపీని అడిగి వివరాలు తెలపాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 18 నుంచి నామినేషన్లు ప్రారంభమై 25తో ముగుస్తాయని, అందువల్ల వెంటనే వివరాలు ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను 16కు వాయిదా వేసింది.

# చంద్రబాబు పిలుపునకు అద్భుత స్పందన

- టీడీపీ ఫర్ ఆంధ్ర వెబ్‌సైట్ ద్వారా పెద్దఎత్తున విరాళాలు
- ఇప్పటివరకు విరాళాలు పంపిన 5వేలమంది కార్యకర్తలు



అమరావతి(చైతన్యరథం): టీడీపీ ఫర్ ఆంధ్ర వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విరాళాలు అందించాల్సిందిగా తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపునకు అనూహ్య స్పందన లభిస్తోంది. మూడురోజుల క్రితం ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను చంద్రబాబు ప్రారంభించగా, ఇప్పటి వరకు 5వేల మందికి పైగా అభిమానులు,కార్యకర్తలు, నాయకులు విరాళాలు అందజేశారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే మూలసిద్ధాంతంతో ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు అన్న ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత గత నాలుగు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అప్రతిహతంగా ప్రజా శ్రేయస్సు కోసం నిరంతర పోరాటం చేస్తూనే ఉంది. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో కొన్ని ఆటుపోట్లు ఎదుర్కొన్నా లక్షలాది మంది తెలుగు ప్రజల మద్దతుతో ఎప్పటికప్పుడు పసుపు జెండా సగర్వంగా ఎగురుతూనే ఉంది. ఐదేళ్ల అరాచక పాలన కారణంగా గతంతో పోలిస్తే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గడ్డు పరిస్థితుల్లో ఉంది. రాజధాని లేదు, పోలవరం ఆగిపోయింది, మౌలిక సదుపాయాల్లేవు. ఇసుక, మద్యం పేరుతో ప్రజల్ని దోపిడీ చేస్తున్నారు. ఉపాధి లేక లక్షలాది ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారు. ప్రాణాలకు తెగించి అయినా రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అనివార్య పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ స్థిరపడినా నా జన్మభూమి అనే భావనను మదినిండా నింపుకున్న తెలుగువారు తమ సంపాదనలో కొంతమొత్తాన్ని రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీకి విరాళంగా ఇవ్వాల్సిందిగా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. విరాళాలు అందించేవారు టిడిపిఫర్ఆంధ్ర.కామ్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి విరాళాలు అందజేయడం ద్వారా నవ్యాంధ్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందిగా తెలుగుదేశం పార్టీ పిలుపునిస్తోంది.

# జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

- ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- టెక్కలిలో ఇంటింటి ప్రచారం
- కూటమి అభ్యర్థులను గెలిపించాలని వినతి



టెక్కలి (చైతన్యరథం): వైసీపీ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కూటమి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అచ్చెన్నాయుడు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మట్లాడుతూ టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామన్నారు. వైసీపీ అరాచకాలతో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, జగన్ దెబ్బకు రాష్ట్రమంతా భ్రష్టు పట్టిపోయిందని, అన్ని రంగాలు దెబ్బతిన్నాయన్నారు. వైసీపీ పాలనలో ఎక్కువగా నష్టపోయింది ఎస్సీలేనని, దళితుల కోసం టీడీపీ తెచ్చిన 27 పథకాలను రద్దు చేసి, వారిని అన్ని రకలుగా మోసం చేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తిగా అటకెక్కాయన్నారు. రాష్ట్రంలో గంజాయి వినిగియోగం పెరిగిందని, నాసిరకం మద్యం తాగి అనేక మంది ప్రాణాలు పోతున్నాయన్నారు. నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని, విద్యుత్‌ఛార్జీలు,ఆర్టీసీ ఛార్జీలు, చెత్తపై పన్ను ఇలా ప్రజల్ని జగన్ ప్రభుత్వం పీక్కుతింటోందన్నారు. సంక్షేమం పేరుతో ఒక చేత్తో రూ.10ఇచ్చి మరో చేత్తో పన్నులు, ఛార్జీల బాదుడుతో రూ.100లాక్కుంటు న్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ అరాచకపాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలని, మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

### టీడీపీలో చేరిన వాలంటీర్లు

కోటబొమ్మాళిమండలం తులసిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం పాల్గొన్న అచ్చెన్నాయుడు సమక్షంలో ఇద్దరు వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వారికి అచ్చెన్నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలకు సేవ చేయాలని తమను ఉద్యోగంలో తీసుకున్న ప్రభుత్వం... అనంతరం వైసీపీకి అనుకూలంగా పనిచేయాలని ఒత్తిడి తీసుకురావడంతోనే తాము రాజీనామా చేశామని వాలంటీర్లు తోట సింహాచలం, పట్టా కాశీపతులు తెలిపారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, కానీ కొంతమంది వాలంటీర్లు అధికార పార్టీ కోసం పనిచేయడాన్ని మాత్రమే తాము తప్పుబడుతున్నామన్నారు. ఎన్నికల సంఘంనిబంధనల మేరకు వాలంటీర్లు నడుచుకోవాలని లేదంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం అందిస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# లోకేష్ ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారు

### సీఈసీకి కనకమేడల ఫిర్యాదు



- డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారు
- అధికార పార్టీతో అంటకాగుతూ ప్రతిపక్షాలను వేధిస్తున్నారు
- వారిని తక్షణం మార్చేసి, కొత్తవారిని నియమించాలి

న్యూఢిల్లీ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి రాజ్యసభ మాజీసభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని ఏజెన్సీల ద్వారా పెగాసస్ సాఫ్ట్‌వేర్ సాయంతో లోకేష్ ఐ ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు ఆపిల్ సంస్థ నుండి భద్రతా సందేశాలు సందేశాలు వచ్చాయ ఈసీకి రాసిన లేఖలో కనకమేడల తెలిపారు. ఇలాంటి సందేశాలే లోకేష్‌కు ఈఏడాది మార్చిలో సైతం వచ్చాయన్నారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ ఆర్ ఆంజనేయులు అధికారపార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇప్పటికే అనేకమార్లు ఈసీ దృష్టికి తీసుకొచ్చాం. రాష్ట్ర డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు ఎన్డీఏ కూటమిలోని సభ్యులపై వివక్షపూరి తంగా వ్యవహరిస్తున్నారు. గత రెండేళ్లుగా ఇన్‌ఛార్జ్‌గా విధులు నిర్వర్తిస్తున్న డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి నియామకం ప్రకాష్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధం. పీఎస్ఆర్ ఆంజనేయులు అధికారపార్టీకి తొత్తుగా పనిచేస్తున్నారని ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సాధారణ ఎన్నికల నేపథ్యంలో అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న వీరిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుని.. వారి స్థానాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను నియమించాలని కనకమేడల కోరారు.

# పేదల ద్రోహి జలగన్న - పేదల పెన్నిధి చంద్రన్న

## ధరలు, పన్నులు, ఛార్జీల బాదుడే బాదుడు

## భారీగా నిత్యావసర సరుకుల ధరలు - ప్రతి పేద కుటుంబంపై రూ.3,11,344 అదనపు భారం

| వస్తువు | చంద్రన్న పాలనలో కిలో ధర(రూ.) | జగన్‌రెడ్డి పాలనలో కిలో ధర(రూ.) | ఒక కుటుంబంపై నెలకు భారం | | అధనపు భారం ఒక నెలకు (రూ.) |
|---|---|---|---|---|---|
| | | | ఒక కిలోపై వ్యత్యాసం (రూ.) | నెల వాడకం | |
| బియ్యం | 40 | 55 | 15 | 25 కిలోలు | 375 |
| రేషన్ కందిపప్పు (ప్రస్తుతం రద్దు చేశారు) | 40 | 180 | 140 | ఒక కిలో | 140 |
| వంట నూనె | 89 | 165 | 76 | 3 లీటర్లు | 228 |
| పెసరపప్పు | 86 | 173 | 87 | ఒక కిలో | 87 |
| మినప పప్పు | 79 | 162 | 83 | ఒక కిలో | 83 |
| పంచదార | 26 | 50 | 24 | 2 కిలోలు | 48 |
| వేరుశనగపప్పు | 80 | 164 | 84 | ఒక కిలో | 84 |
| చింతపండు | 122 | 310 | 188 | ఒక కిలో | 188 |
| కూరగాయలుపండ్లు (నెలకు సగటున) | 500 | 1200 | 700 | సగటున | 700 |
| పెట్రోల్ | 76 | 112 | 36 | 15 లీటర్లు | 540 |
| గ్యాస్ | 746 | 970 | 224 | ఒక సిలిండర్ | 224 |
| విద్యుత్ఛార్జీలు | 200 | 500 | 300 | సగటు ధర | 300 |
| కొత్తగాచెత్త పన్ను | 0 | 120 | 120 | బాదుడు | 120 |
| ఇంటిపన్ను (ఏడాదికి) | 200 | 800 | 600 | నెలకు రూ.50 | 50 |
| ఫైబర్నెట్/కేబుల్ | 149 | 350 | 201 | బాదుడు | 201 |
| మద్యం(ఒక క్వార్టర్) | 60 | 160 | 100 | సగటు 20 రోజులు | 2000 |
| ఒక నెలకు ఒక పేదకుటుంబంపై జగన్ రెడ్డి మోపిన సగటు అదనపు భారం | | | | | రూ.5,368 |
| 58 నెల్లో ఒక్కో కుటుంబంపై జగన్ రెడ్డి మోపిన అదనపు భారం (రూ.5,368X52 నెలలు) | | | | | రూ 3,11,344 |

| | |
|---|---|
| ఒక్కో కుటుంబంపై 58 నెలల్లో మోపిన మొత్తం భారం | రూ.8,57,757 |
| పెంచిన ధరల వలన ఒక్కో కుటుంబంపై మోపిన ధరల భారం | రూ.3,11,344 |
| ఒక్కో కుటుంబంపై పన్నుల మోపిన పన్నుల భారం | రూ.1,52,413 |
| ఒక్కో కుటుంబంపై మోపిన అప్పుల భారం | రూ.3,94,000 |

*ఇచ్చేది గోరంత - దోచేది కొండంత - పేదల ద్రోహి జగన్ రెడ్డి*

### వాహనమిత్ర
### ఇచ్చేది రూ.10 వేలు - గుంజుకునేది రూ.1 లక్ష

| వాహన మిత్ర ద్వారా ఏటా ఇస్తున్నది : రూ.10,000 | | |
|---|---|---|
| | పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల భారంతో ఏడాదికి | రూ. 25,000 |
| | పోలీస్ & ఆర్‌టీవో అధికారుల జరిమానాలు | రూ. 10,000 |
| | పెరిగిన మద్యం ధరలవల్ల | రూ. 45,000 |
| | పెటీమెంట్, బ్రేక్ పర్మిట్ మరియు గ్రీన్ ట్యాక్స్ | రూ. 5,000 |
| | గుంతల రోడ్ల వల్ల పెరిగిన రిపేర్ల ఖర్చు | రూ. 15,000 |
| | మొత్తం | రూ.1,00,000 |

చైతన్యరథం



# జగన్ ఐదేళ్ల పాలనలో.. బాగుపడింది ఐదుగురే!




- గతానికి మించి అభివృద్ధి చేస్తా
- శవరాజకీయులను తరిమికొట్టండి
- మైనారిటీలకు అన్యాయం జరగనివ్వను
- బంగారు భవిష్యత్ కూటమితోనే సాధ్యం
- పేదలను కలవనివాడు పేదలమనిషా?
- నా పథకాలు.. జగన్‌లా నకిలీ నవరత్నాలు కాదు
- రాష్ట్రాభివృద్ధికి కూటమిని గెలిపించండి
- రేపల్లె ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

రేపల్లె (చైతన్యరథం): అసమర్థ జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. అన్ని వర్గాల జీవితాలతో ఆడుకున్న జగన్ ఏలుబడిలో బాగుపడింది ఐదుగురు రెడ్లు మాత్రమేనన్నారు. జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే బాగుపడ్డారని, రాష్ట్ర ప్రజల బతుకును మాత్రం విధ్వంసానికి గురి చేశాడని జగన్‌పై చంద్రబాబు విరుచుకుపడ్డారు. బాపట్ల జిల్లా రేపల్లెలో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం సభలో తెదేపా అధినేత చంద్రబాబు భావోద్వేగంతో మాట్లాడారు. తుపానుతో ఈ ప్రాంతం అల్లాడిపోతే నేను వచ్చానుగానీ, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వచ్చాడా? అని చంద్రబాబు నిలదీశారు. రైతాంగం తీవ్ర సంక్షోభానికి గురై రైతులు ఆత్మహత్యలకు పాల్పడినా.. పెత్తందారుకు కనికరం లేదని దుమ్మెత్తిపోశారు. కాల్వల్లో పూడిక తీయకపోవడంతో పంట వరదపాలైందని, జగన్ ఐదేళ్ల పాలనలో ఎవరి జీవన ప్రమాణాలు పెరిగాయని బాబు ధ్వజమెత్తారు. చెప్పింది చేసే సత్తా కూటమికి మాత్రమే ఉందని, రాష్ట్రాభివృద్ధికి నిర్దుష్టమైన ప్రణాళికతో మీముందుకు వచ్చానని అన్నారు. గతంలో నేనుచేసిన అభివృద్ధి కార్యక్రమాల కంటే మెరుగైన విధానాలతో పనిచేస్తామని, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే సంకల్పంగా పవన్ కల్యాణ్‌తో కలిసి వస్తున్నానని, కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రానున్న బీజేపీతో కలిసింది.. రాష్ట్రాభివృద్ధికి అత్యధిక నిధులు సాధించడానికేనన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామంటూనే, నేను అభివృద్ధికి ఒక డ్రైవర్‌ను. గతంలో మీరందరు చూశారు. అంతకంటే మెరుగ్గా మరలాచేసే సత్తా నాకుంది. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణే మా అజెండా. జెండాలు వేరైనా అజెండా మాత్రం ఒక్కటే అన్నారు. ప్రజాగళానికి పోటెత్తుతున్న ప్రజలను చూస్తుంటే-ఎన్నికలు లాంఛనమేనని తేలిపోయిందని రేపల్లె సభకు హాజరైన అశేష ప్రజానీకాన్ని చూసి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'తండ్రులు బిడ్డలను భుజాలకెత్తుకుని వచ్చారు. తలులు, పిల్లలు జెండాలు పట్టుకుని వచ్చారు. ఆ తల్లిదండ్రులు నాపై ఉంచిన నమ్మకం చూస్తుంటే సంతోషంగా ఉంది. మీ నమ్మకాన్ని నిలబెడుతాం. నాకు 73 సంవత్సరాలు. కానీ, నా ఆలోచనలు నవ యువకుడి ఆలోచనలే. రాబోయే 25 ఏళ్లలో ప్రపంచంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మీ భవిష్యత్తును బంగారం చేయడమే నా లక్ష్యం' అని చంద్రబాబు ఉద్వేగంగా ప్రకటించారు.

'నేను నాయకులతో వస్తుంటే.. ఒంటరినంటున్న జగన్ శవాలతో వస్తున్నాడు. అతనిది శవరాజకీయం, నాది ప్రజారాజకీయం. అక్కను వేధిస్తున్న వ్యక్తులను అడ్డుకున్నందుకు అమర్‌నాథ్ గౌడ్‌ను చంపేశారు. దోషులకు శిక్ష పడలేదుగానీ, అక్క మాత్రం ఇంకా వేధింపులకు గురవుతూనే ఉంది. చీరాల ఇసుక ట్రాక్టర్‌లో శవం తేలింది. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ జగన్‌తో కలిసి తిరుగుతున్నాడు. అదీ జగన్ పాలన' అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్ గెలస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని ఆనాడే చెప్పానని, చెప్పిందే నిజమైందన్నారు. పోలవరాన్ని 72శాతం పూర్తి చేశాం. పట్టిసీమను ఆగమేఘాల మీద పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చాం. జగన్ వచ్చాక పట్టిసీమను ఆపేస్తే, పోలవరాన్ని గోదావరిలో కలిపేశాడని దుయ్యబట్టారు. ప్రజావేదికను కూల్చి అమరావతి విధ్వంసానికి ఒడిగట్టిన జగన్ -ఐదేళ్లలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రాష్ట్రం ఏర్పాటు తరువాత పరిశ్రమల తీసుకొచ్చి ఆదాయాన్ని పెంచి.. తెలంగాణ తలసరి ఆదాయంతోవున్న వ్యత్యాసాన్ని తగ్గిస్తే, జగన్ ఏలుబడిలో ఆ వత్యాసం రెండింతలు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

పేదల మనిషినని చెప్పుకుంటున్న జగన్ -ఐదు రూపాయలకు అన్నంపెట్టే అన్న క్యాంటీన్లను ఎందుకు రద్దు చేశాడో ప్రజలు ఆలోచించాలన్నారు. జగన్ పాలనలో పేదలు నిరుపేదలయ్యారని, క్లాస్‌వార్ మాస్‌వార్ అంటూ నాటకాలాడుతున్న జగన్‌ది క్యాష్‌వార్ అని చంద్రబాబు దుయ్యబట్టారు. తెదేపా హయాంలో నాణ్యమైన లిక్కర్‌ను తక్కువ ధరకు అందిస్తే.. మద్యమే నిషేధిస్తానన్న వ్యక్తి నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు క్యాష్‌కు అమ్ముకుని వేల కోట్లు వెనకేసుకున్నాడని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం మద్యంతో ప్రజారోగ్యాన్ని ప్రమాదస్థాయికి తీసుకెళ్లిన జగన్‌ను క్షమించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. జగన్ ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చాడా? అని ప్రజలను ప్రశ్నించారు. కరెంటు ఛార్జీలు, మద్య నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్‌లు అమలు చేశాడా? అని నిలదీశారు. జగన్ రెడ్డి నాలుకకు మడతలు ఎక్కువ. అందుకే చెప్పిన అబద్దాలు మరలా చెప్పకుండా చెప్పడంలో దిట్ట. నీతి గురించి మాట్లాడడానికి జగన్ రెడ్డి సిగ్గుకూడా లేదు. జగన్‌రెడ్డి నమ్మకద్రోహానికి మీరు గుద్దే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వాలని బాబు పిలుపునిచ్చారు. ఏ అర్హతతో సామాజిక న్యాయం గురించి జగన్ మాట్లాడుతున్నాడని ప్రశ్నిస్తూ, బీసీలకు 30, ఎస్సీలకు 27 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. కాపు కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్లు ఇస్తానని మాటతప్పాడు. ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, దుల్హన్‌లను రద్దు చేశాడు. మౌజం, ఇమామ్‌లకు గౌరవవేతనం ఇవ్వలేదు. హామీలు నెరవేర్చానని పచ్చి అబద్ధాలు చెప్పడం జగన్‌కే చెల్లిందని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### కూటమి తెచ్చిన సూపర్ టెన్.. జగన్ నకిలీ నవరత్నాలు కాదు.

కూటమి ప్రకటిస్తున్న సూపర్ టెన్ పథకాలు జగన్ తెచ్చిన నకిలీ నవరత్నాల్లాంటివి కాదని చంద్రబాబు అన్నారు.రాష్ట్రఆదాయం పెంచి ఆడబిడ్డల నిధికిఖర్చు చేస్తామని, జగన్ మాదిరి పది ఇచ్చి వంద కొట్టేసేవాళ్లంకాదని చంద్రబాబువ్యాఖ్యానించారు.కూటమి 'సూపర్' పథకాలతో ఆడబిడ్డలు, యువత, అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు వివరించారు.

### స్థానిక సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజాగళం వేదికనుంచి నియోజకవర్గ అభివృద్ధికి చంద్రబాబు వరాలు ప్రకటించారు. 'రేపల్లెలో వంద పడకలు ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేస్తాం. టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు అందిస్తాం.రేపల్లె -నిజాంపట్నం శాశ్వత డంపింగ్ యర్డు పూర్తి చేస్తాం. అనంతవరం కరకట్టను అభివృద్ధి చేస్తాం. వాన్‌పిక్ సిటీని పూర్తిచేసి నిజాం పట్నంను అభివృద్ధి చేస్తాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇస్తాం. బీసీలకు ఏడాదికి రూ.30 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. రేపల్లే బీసీ నియోజకవర్గం. తెదేపా బీసీల పార్టీ. రూ.500కోట్ల ఆదరణతో బీసీలను ఆదుకుంటాం. మత్స్యకారులు, గౌడ, చేనేతలు ఉన్నారు. వాళ్లందరి కోసం బీసీ డిక్లరేషన్ తీసుకొస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### మైనారిటీలకు అన్యాయం జరగదు

తాను ఎన్డీయేలోవున్నా మైనారిటీలకు అన్యాయం జరగనివ్వనని, రక్షణ కల్పించి పూర్తిగా ఆదుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రజల మనిషి అనగాని. రేపల్లె ఆయన కుటుంబం. ప్రతీ ఇల్లు ఆయన ఇల్లే. ఇప్పటికి రెండుసార్లు గెలిపించారు. ఈసారి 51వేల ఓట్ల మెజారిటీతో అనగానిని గెలిపించాలని కోరుతున్నా అన్నారు. రోడ్లపై గ్రావెల్ దొంగిలించిన వ్యక్తి ఇక్కడి వైసీపీ అభ్యర్థి. అలాంటి దొంగపైన పోలీస్ ఆఫీసర్‌ను నిలబెట్టానని చమత్కరిస్తూ, కృష్ణప్రసాద్ చదువుకున్న మంచి ఐపీఎస్ అధికారి.బాపట్ల ఎంపీగా మంచి మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేను చదువుకున్న వ్యక్తులను ప్రోత్సహి స్తాను. జగన్ దొంగలు, భూకబ్జాదారులను ప్రోత్సహిస్తున్నాడు. రేపల్లె ఆడపడుచులు వీరవనితలుగా ముందు కొచ్చారు.జన సైనికులు వీరోచితంగా బయటకొచ్చారు. గోదావరి ఉధృతి మీలో కనిపిస్తోంది. కాలుపెట్టాలని వైకాపా ప్రయత్నిస్తే సముద్రంలోకి కొట్టుకుపోవడం ఖాయం. కూటమి సభ్యులు, మూడుపార్టీల కార్యకర్తలు రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి పనిచేయాలని నిర్ణయించాం. నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని, పవన్‌మీద అభిమానాన్ని గుర్తు చేసుకుని.. మూడు పార్టీల కార్యకర్తలు కలిసి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.






# వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసేది చంద్రబాబే




- విసుకొండ నియోజకవర్గ ప్రజలకు లోకేష్ ఇచ్చిన హామీ నెరవేరుతుంది
- టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు
- నిజమైన అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యం
- వినుకొండ నియోజకవర్గ పర్యటనలో భువనేశ్వరి ఉద్ఘాటనం

వినుకొండ(చైతన్యరథం): వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసి పల్నాడు ప్రాంతం ప్రజలకు సాగు, తాగునీరు అందించేది చంద్రబాబేనని నారా భువనేశ్వరి అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ ఈ ప్రాంత ప్రజలకు వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేస్తామని ఇచ్చినహామీ వచ్చే ఎన్నికల్లో గెలిచిన అనంతరం నెరవేరుస్తారని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, రేమడిచర్ల గ్రామంలో శుక్రవారం నిజం గెలవాలి పర్యటన సందర్భంగా తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, గ్రామస్తులతో భువనేశ్వరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకున్న ప్రజలు పూర్తిగా మోసపోయారన్నారు. పేద ప్రజలకు కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు ప్రభుత్వం గత ఐదేళ్లుగా అధికారంలో ఉందని విమర్శించారు. వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్,కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, పన్నులు పెరిగి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రబాబుపాలనలో ఒక్కసారి కూడా కరెంటు ఛార్జీలు పెంచకుండా... 24గంటలు కరెంటు ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మండు వేసవిలో రాష్ట్రాన్ని పూర్తిగా అంధకారంలో మగ్గబెడుతున్నారని భువనేశ్వరి దుయ్యబట్టారు.

**ప్రశ్నిస్తే దాడులు**

వైసీపీ అరాచకాలను ప్రశ్నిస్తున్న ప్రజలు, ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై వైసీపీ గూండాలు, నాయకులు దాడులకు పాల్పడుతున్నారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదు. ఏపీకి ఒక్క కంపెనీ కూడా రాలేదు. యువత నిరుద్యోగ సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక కంపెనీలు పక్క రాష్ట్రానికి పారిపోతున్నాయి. దీనివల్ల ఏపీలోని యువత ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడుతున్నారు. చంద్రబాబు కష్టపడి తెచ్చిన కంపెనీలను వైసీపీ నాయకులు కక్షకట్టి రాష్ట్రం నుండి తరిమేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. చంద్రబాబు 72శాతం పూర్తిచేసిన పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం కక్షకట్టి గోదావరిలో ముంచి నాశనం చేస్తోంది. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు అన్ని విధాలా విసిగిపోయి ఉన్నారు... ఇలాంటి దుర్మార్గపు పాలనను అంతం చేసే సమయం రాష్ట్ర ప్రజల చేతుల్లోకి వచ్చింది. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీ పాలనను అంతం చేయాలి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే రాష్ట్ర ప్రజలు లక్ష్యంగా పెట్టుకోవాలి. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే... ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడమే ఈ పార్టీల లక్ష్యం. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలను కూడా తిరిగి పునరుద్ధరిస్తారని భువనేశ్వరి చెప్పారు.

# రాష్ట్ర పునర్నిర్మాణమే చంద్రబాబు విధానం!

- అందుకు జగనాసుర వధే నినాదం
- 5 కోట్ల ప్రజల ఉజ్వల భవితే అజెండా
- మెరుగైన సంక్షేమం, పరుగులిడే అభివృద్ధే లక్ష్యం
- 2014-19లో చేసిన పనులే సాక్ష్యం
- జగన్ చీకటి అధ్యాయానికి చరమగీతమే తొలి అడుగు
- కూటమి ప్రభుత్వం కోసం ఆతృతతో ప్రజలు
- తీవ్ర నైరాశ్యంలో జగన్ శిబిరం
- విష ప్రచారంతో దిగజారుడు రాజకీయం

**కపట సాక్షి**

పోగాలము దాపురించిన వారు దీప నిర్వాణ గంధమును ఆఘ్రాణించలేరు. అరుంధతీ నక్షత్రమును చూడలేరు. మిత్ర వాక్యమును వినలేరు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శిబిరం ఇదే పరిస్థితిలో ఉంది నేడు. త్వరలో జరగనున్న ఎన్నికలలో పరాజయం తప్పదని తెలిసి పూర్తి నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతోంది. దింపుడు కళ్లెం ఆశలతో అబద్ధాలకు దిగజారుతోంది.

ఈ వైరాగ్యం జగన్‌రెడ్డి అవినీతి మానస పుత్రిక 'సాక్షి' (12.4.2024) సంచికలో 'ఆరోపణలే అజెండా' అన్న పతాక శీర్షికతో ప్రచురితమైన కథనంలో నగ్నంగా వెల్లడైంది. ఆ వార్త సారాంశమేమంటే.. చంద్రబాబుకు ఓ విధానమూ లేదట.. నినాదమూ లేదట. ఈ వార్తను కపట 'సాక్షి' వండివార్చిన తీరే అందులోని అసంబద్ధతను బట్టబయలు చేసింది.

**నవ్యాంధ్ర వడివడి అడుగులు**

ఉమ్మడి రాష్ట్ర విభజనానంతరం ఏర్పడిన నవ్యాంధ్ర ప్రజలు ఎంతో నమ్మకంతో 2014 ఎన్నికల్లో కొత్త రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని ఎన్నుకున్నారు. తండ్రి శవం పక్కనే సింహాసనం కోసం తహతహలాడిన జగన్‌రెడ్డిని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఎందుకు..? పురిటి కష్టాలతో జన్మించిన నవ్యాంధ్రను సరైన మార్గంలో, సరైన రీతిలో, సరైన వేగంతో ఇతరులతో పోటీపడి నడిపించగల సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అని 2014లో జనం ఆయన వెంట నడిచారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు 2014-19 కాలంలో రేయింబవళ్లు కష్టపడి అధికార యంత్రాంగాన్ని పరుగులెత్తించి, వివిధ పథకాలు, కార్యక్రమాలతో కొత్త రాష్ట్రానికి ఒక గుర్తింపు తెచ్చారు. వినూత్న విధానాలతో భారీ శ్రమతో అమరావతి రాజధాని ప్రాజెక్టును పరుగులెత్తించారు. సగటు మనిషి ఇల్లు కట్టుకోవటానికి కనీసం రెండు సంవత్సరాలు పడుతుంది. లోతైన పరిశీలనతో, విస్తృత చర్చల నేపథ్యంలో, ప్రముఖ అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం, సహకారాలతో రాజధాని ప్రణాళికను రూపొందించి, నిర్మాణాలు చేపట్టి రూ.15వేల కోట్ల పనులను శరవేగంతో నడిపించారు. దేశ, విదేశాల నిపుణులు అబ్బురపోయేలా చేశారు. నవ్యాంధ్ర ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ వారిలో ఓ బలమైన ఆశను, భవితపట్ల విశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపారు. చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన పలు నిర్మాణాలు, పూర్తయి వినియోగంలోవున్న పలు భవనాలు చంద్రబాబు పాలనా దీక్షకు సజీవ తార్కాణాలుగా ఉన్నాయి. అవే జగన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనకు ప్రధాన ఆధారంగా మిగిలాయి.

**కొత్త పుంతలు తొక్కిన సంక్షేమం**

సంక్షేమం, అభివృద్ధిలను రెండు కళ్లుగా భావించే చంద్రబాబు 2014-19లో ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటూ పలు వినూత్న పథకాలను ప్రారంభించారు. అవ్వాతాతల నెలవారీ పింఛనును రూ.200 నుంచి పదిరెట్లు పెంచి రూ.2000 చేశారు. వివిధ సామాజిక వర్గాల ప్రత్యేక ప్రయోజనాల నిమిత్తం ఎస్సీలకు 27 పథకాలు, ఎస్టీలకు 16, బీసీలకు 30, మైనారిటీలకు 10 ప్రవేశపెట్టారు. ఆదరణ, డా.అంబేద్కర్ విదేశీవిద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, చంద్రన్న బీమా, స్కిల్ డెవలప్‌మెంట్, స్వావలంబనతో కూడిన సాధికారతకు మున్నెన్నడూ చూడని పథకాలను రూపొందించారు.

ప్రజలు.. ముఖ్యంగా గ్రామీణ పేదల రేపటి కోసం ఎంతో కీలకమైన ఆర్థికాభివృద్ధికి మూలమైన మౌలిక రంగాల అభివృద్ధికి కృషి చేశారు నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు. ఇందుకు రాష్ట్ర జీవనాడి పోలవరమే ఉదాహరణ. ఈ పథకం పనులను పరుగులెత్తించి 72 శాతం పూర్తి చేశారు. కీలకమైన సాగునీటి రంగంపై రూ.68వేల కోట్ల వ్యయం చేశారు. రహదారులు, రవాణా రంగంలో పలు మార్పులు తెచ్చారు. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో లక్షలాది కోట్ల పెట్టుబడులతో 6 లక్షల ఉద్యోగాలు అందించారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇవి చాలవా ముఖ్యమంత్రిగా చంద్రబాబు 2014-19లో చేసింది చెప్పుకోవటానికి? అయినా చెప్పుకోవడానికి ఏమీలేక ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని కపట 'సాక్షి' జగన్‌రెడ్డి తరఫున శుక్రవారం సంచికలో పతాక వార్తలో వాపోయింది. అంతటి ఘనత కలిగిన చంద్రబాబు ముందు జగన్‌రెడ్డి నిలబడలేకపోవటాన్ని చూసి తమ శిబిరంలో నెలకొన్న నైరాశ్యానికి తానే అద్దం పట్టింది.

**జగన్‌కి ఏముంది చెప్పుకోవటానికి?**

అధికారంలోకి వచ్చిన అనతి క్షణాల్లోనే చేసిన 'ప్రజావేదిక' విధ్వంసమా? శిథిలమైన అమరావతా? రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిన నవ్యాంధ్రా? గోదాట్లో మునిగిపోయిన పోలవరమా? పారిపోయిన పరిశ్రమలు, పెట్టుబడులా? నిర్వీర్యమైన యువతా? అనునిత్యం హత్యలకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలా? ఆత్మహత్యల్లో దేశంలోనే ముందున్న రైతాంగమా? మాన, ప్రాణ రక్షణలేని రాష్ట్ర మహిళలా? ప్రభుత్వ నిర్వాకాలను ప్రశ్నించటానికి, తమ హక్కులను కాపాడుకోవటానికి నోరు విప్పటానికి కూడా భయపడుతూ బిక్కుబిక్కుమని బతుకుతున్న ప్రజానీకమా?

సంక్షోభంలో పడిపోయిన సంక్షేమమా? జగన్ ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలుకాకపోవడంతో మోసపోయిన రైతులు, మహిళలు, విద్యార్థులా? చంద్రబాబు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల రద్దుతో తీవ్రంగా నష్టపోయిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాల వారా? జగన్ బృందం ఇసుక దోపిడీతో బతుకు బజారుపాలైన 40 లక్షలమంది నిర్మాణరంగ కార్మికులా? గుంతలమయమైన రోడ్లా? కనుచూపుమేరలో కానరాని అభివృద్ధా? అప్పుల కుప్పగా మారిన రాష్ట్రమా?

సకాలంలో జీతాలందక ఐదేళ్లుగా కష్టాలు పడుతున్న వివిధ కేటగిరీల ఉద్యోగులు, ఉపాధ్యాయులా? పంచాయితీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యంతో నిష్క్రియాపరులైన వైసీపీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులా? ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దర్శన భాగ్యం గత ఐదేళ్లుగా లభించని అధికారపార్టీ శాసన సభ్యులా? గత ఐదేళ్లలో తానేమి చేశాడని చెప్పుకోగలదు ఈ ముఖ్యమంత్రి? ఏమీ లేదు కనుకనే చంద్రబాబుపై పడి ఏడవడం.

కపట 'సాక్షి' వండివార్చిన సదరు అసత్యపు కథనంలో.. ముఖ్యమంత్రి తరఫున వకాల్తా పుచ్చుకుని ఇంకొన్ని అవాస్తవాలను అచ్చువేసింది. అవి కూడా పూర్తిగా డొల్లే. జగన్‌రెడ్డి బడులను బాగుచేసి, విద్యావ్యవస్థను మార్చేస్తే.. 6 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ బడులను ఎందుకు వీడినట్టు? పేదలందరికీ వైద్యాన్ని అందిస్తే నెట్‌వర్క్ ఆస్పత్రులకు వందల కోట్ల బకాయిలు ఎందుకు పేరుకున్నాయి? కొండ ప్రాంతాల్లో మహిళలు ఆస్పత్రులకు పోతూ దారిలో ఎందుకు ప్రసవిస్తున్నారు. సరైన వైద్యం అందక అనారోగ్యంతో ప్రాణాలు వదిలిన వారిని కిలోమీటర్ల కొద్దీ భుజాలపై ఎందుకు మోసుకుపోవాల్సి వస్తోంది? సాగును బాగు చేస్తే ఆత్మహత్యల్లో మన రైతన్నలు దేశంలోనే ఎందుకు అగ్రస్థానంలో ఉన్నారు? లక్షలాది ఉద్యోగాలిస్తే నిరుద్యోగంలో మనమే ఎందుకు ముందున్నాం? అధికారం కోసం 730 హామీలిచ్చిన జగన్‌రెడ్డి 85 శాతం ఎందుకు అమలు చేయలేదు?

చెప్పుకునేందుకు ఏమీలేక తెదేపా -భాజపా - జనసేన కూటమిపై ఏడుపు. కేంద్రంలో రెండుసార్లు ప్రధానమంత్రి అయిన మోదీ లోక్‌సభలో సొంతంగానే మెజార్టీ పొందినా పొత్తులు పెట్టుకోలేదా? విజయం తథ్యమని తెలిసినా మూడోసారి కూడా పొత్తులతో సాగడంలేదా? పొత్తులు రాజ్యాంగ విరుద్ధమా? అనైతికమా? కనుక.. ఇవన్నీ ఎన్నికల ముంగిట పోగాలము దాపురించిన వారు పలికే నిస్సహాయ మాటలు, నైరాశ్యపు చేష్టలు. జగన్ బృందానికి తెలుసు. ఆయన దెబ్బకు విధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణమే చంద్రబాబు విధానమని.. జగనాసురవధే నినాదమని... ఐదుకోట్ల ప్రజల ఉజ్వల భవితే అజెండా అని!

# పేదరికంలేని మంగళగిరి నా సంకల్పం... సాధించి తీరుతా!

- రత్నాలచెరువు నివాసితుల ఇళ్లస్థలాలను రెగ్యులరైజ్ చేస్తాం
- వీవర్స్‌శాలల ఏర్పాటుతో చేనేతల ఆదాయం పెంచుతాం
- మంగళగిరి నియోజకవర్గ రచ్చబండ సభల్లో యువనేత లోకేష్





మంగళగిరి(చైతన్యరథం): తాను మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక రత్నాలచెరువు ఎసైన్డ్, చెరువు పోరంబోకు భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి బట్టలు పెట్టి మరీ పట్టాలు అందజేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రత్నాలచెరువు, తాడపల్లి రూరల్ వడ్డేశ్వరం రాధారంగా నగర్, తాడేపల్లి క్రిస్టియన్ పేటల్లో శుక్రవారం నిర్వహించిన రచ్చబండ సభలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక గత పాతికేళ్లలో జరిగిన నష్టాన్ని భర్తీచేసి, మంగళగిరిని అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తానన్నారు. యువగళం పాదయాత్రలో రాష్ట్రమంతా తిరిగినా నా మనసంతా మంగళగిరిలోనే ఉంది. మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక పేదరికంలేని నియోజకవర్గంగా మంగళగిరి తీర్చిదిద్దడం నా సంకల్పం, అహర్నిశలు శ్రమించి ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతా. మంగళగిరి పరిధిలో మరో 10 వీవర్స్‌శాలలను ఏర్పాటుచేసి చేనేతల ఆదాయం పెంచుతాం. 2019లో ఓటమి నాలో కసి పెంచింది. మంగళగిరి సొంతమని భావించి, ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా. సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేశాను. చేనేతల ఆదాయం పెంచేందుకు వీవర్స్‌శాలలను ఏర్పాటుచేశా. జకార్డ్ మగ్గాలు, అధునాతన డిజైన్లు, డైస్ తెచ్చాం. అధికారంలోకి వచ్చాక భూగర్భ డ్రైనేజీతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం, కృష్ణానదినుంచి పైప్‌లైన్ వేసి ప్రతి ఇంటికీ కుళాయిద్వారా తాగునీరు అందజేస్తాం. ప్రజలు నా చుట్టూ తిరగడం కాదు, నేనే ప్రజలచుట్టూ తిరిగి అభివృద్ధి చేస్తా. సమస్యలన్నీ పరిష్కరించి దమ్ము, ధైర్యంతో ప్రజలముందు నిలబడతానని లోకేష్ అన్నారు.

## కరెంటు బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతోంది

జగన్ పుణ్యమా ప్రస్తుతం కరెంటు బిల్లు పట్టుకుంటేనే షాక్ కొడుతోంది. ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు, 3సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచి జనం నడ్డివిరిచారు. గతంలో వందల్లో వచ్చే కరెంటు బిల్లు ప్రస్తుతం వేలల్లో వస్తోంది. మౌలిక సదుపాయాలు కల్పించకుండా కార్పొరేషన్‌లో విలీనం చేసి ఇంటిపన్ను, చెత్తపన్ను పెంచేసి స్థానికులను ఇబ్బంది పెడుతున్నారు. శవరాజకీయాలను అలవాటుగా మార్చుకున్న జగన్మోహన్ రెడ్డి ఈ నెలలో కావాలనే పింఛన్లను ఆలస్యం చేశారు. పింఛన్ల జాప్యంతో 32మంది వృద్ధులను చంపేసి వికృత రాజకీయ క్రీడకు తెరలేపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ. 4వేలకు పెంచడమేగాక ఇతర సంక్షేమ పథకాలను కూడా వాలంటీర్ల ద్వారా అందించే ఏర్పాటు చేస్తాం. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తాం. అప్పులు చేసి సంక్షేమం చేస్తే రాష్ట్రం మరో శ్రీలంకలా మారుతుంది. అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్లబండిలా నడపాలన్నది తెలుగుదేశం పార్టీ విధానమని లోకేష్ వివరించారు.

## లోకేష్ దృష్టికి రత్నాలచెరువు వాసుల సమస్యలు

రత్నాలచెరువు వాసులు తమ సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కళాశాలలకు వెళ్లేందుకు సకాలంలో బస్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ప్రభుత్వంలో ఉన్నవాళ్లకే మళ్లీ ఇచ్చారు, ఇళ్లులేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. చేనేతలకు అధునాతన మగ్గాలు, మార్కెట్ లింకేజి సౌకర్యం కల్పించాలి. బంగారు పనిచేసే స్వర్ణకారులకు సబ్సిడీ రుణ సౌకర్యం కల్పించాలి. రత్నాల చెరువులో 7వేలమంది పద్మశాలీలు ఉన్నారు. కళ్యాణమండపానికి స్థలం కేటాయించాలి. చేనేతలకు జనావాసాలకు దూరంగా కాకుండా స్థానికంగానే ఇళ్లు కట్టించి ఇవ్వాలి. వర్షాలు వస్తే పనుల్లేక పస్తులు ఉండాల్సి వస్తోంది. రత్నాలచెరువులో ఎస్టీలు నివసించే ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం లేదు. స్కూలుకు అనుబంధంగా ఆటస్థలం ఏర్పాటు చేయాలి. ముస్లిం షాదీఖానాకు స్థలం కేటాయించాలి. కొర్రీలు లేకుండా దుల్హన్ పథకం అమలుచేయాలి. ఎస్సీ, ఎస్టీలకు కళ్యాణమండపం నిర్మించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ... విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించి కనెక్టివిటీ పెంచుతాం. ఇళ్లులేని వారందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి స్వర్ణకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. జనాభా దామాషా పద్ధతిన కమ్యూనిటీ హాళ్లకు స్థలాలు కేటాయిస్తాం, రోడ్లనిర్మాణం చేపడతాం, అధికారంలోకి వచ్చాక రూరల్ ప్రాంతాన్ని పంచాయితీగా మార్చుచేసి భారీపన్నుల నుంచి ఉపశమనం కలిగిస్తాం. ముస్లింలకు కొర్రీలు లేకుండా దుల్హన్ పథకాన్ని అమలుచేస్తాం. టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసి మంగళగిరి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.



## రాధారంగా నగర్ వాసుల సమస్యల ఏకరువు

తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం రాధారంగానగర్ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. మా ప్రాంతంలో ఎప్పటినుంచో నివసిస్తున్న వారికి ఇళ్లపట్టాలు, ఇళ్లులేని వారికి కొత్తగా ఇళ్లస్థలాలు ఇవ్వాలి. శ్మశానానికి స్థలం కేటాయించాలి. డీజీపీ ఆఫీసు వైపునకు వెళ్లేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి. జంగమదేవర్లకు ఎంబీసీ రిజర్వేషన్ కల్పించడంతో పాటు శివాలయాల్లో అర్చకత్వానికి అవకాశం కల్పించాలి. ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలి. ఆటస్థలం ఏర్పాటుచేయాలి. మసీదు సెకండ్ ఫ్లోర్ నిర్మాణానికి ఆర్థికసాయం అందించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ దామాషా ప్రకారం శ్మశానానికి స్థలం కేటాయిస్తామని చెప్పారు. దీర్ఘకాలికంగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలతో ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. మంగళగిరికి ఐటీతో పాటు ఇతర పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.











# ఆదుకుంటాం.. అండగా ఉంటాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- ఐదు కుటుంబాలకు పరామర్శ





వినుకొండ, తిరువూరు(చైతన్యరథం): పార్టీ కార్యకర్తలు తమ కుటుంబసభ్యులని, వారికి కష్టం వస్తే ఆదుకోవటం తమ బాధ్యత అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. పార్టీ అధినేత కోసం ప్రాణాలొదిలిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండటం తమ కర్తవ్యమన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండ, ఎన్టీఆర్‌జిల్లా తిరువూరు నియోజకవర్గాల్లో శుక్రవారం భువనేశ్వరి పర్యటించి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. శుక్రవారం ఐదు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మృతిచెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనను చూసి ఉద్వేగానికి గురైన మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, రేమిడిచర్ల గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 10న మృతిచెందిన షేక్‌హుస్సేన్(64), తిరువూరు నియోజకవర్గం, విసన్నపేట మండలం, కొండపర్వ గ్రామంలో గతఏడాది సెప్టెంబర్ 17న మృతిచెందిన శ్రీనివాస రావు(39), అదే గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 13న మృతి చెందిన బాణావత్ దానమ్మ (65), అదే నియోజకవర్గం, ఎ.కొండూరు మండలం, కుమ్మరి కుంట్ల గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 23న మృతి చెందిన గుగులోతు బాబ్ల (70), అదే మండలం, పోలిశెట్టిపాడు గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 19న మృతిచెందిన బొల్లిపోగు నాగరాజు (38) కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు.







# నేడు నిజం గెలవాలి ముగింపు సభ

- చంద్రగిరిలో ప్రారంభం, తిరువూరులో ముగింపు
- ఇప్పటికి 201 కుటుంబాలకు భరోసా ఇచ్చిన భువనేశ్వరి
- నేడు మరో రెండు కుటుంబాలకు పరామర్శ
- సాయంత్రం 4గంటలకు ముగింపు సభ
- హాజరుకానున్న భువనేశ్వరి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు

తిరువూరు( చైతన్యథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి తుది అంకానికి చేరుకుంది. ఉమ్మడి కృష్ణాజిల్లా, తిరువూరు నియోజకవర్గం, తిరువూరు పట్టణంలోని దారా పూర్ణయ్య టౌన్‌షిప్ స్థలంలో నిజం గెలవాలి కార్యక్రమం శనివారంతో ముగియనుంది. చివరిరోజు ఇద్దరు కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తే రాష్ట్రవ్యాప్తంగా 203కుటుంబాల పరామర్శ పూర్తవుతుంది. శుక్రవారం వరకు 201 కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి, వారిని ఓదార్చి, వారికి భరోసానిస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక ఆకస్మికంగా మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి గతేడాది అక్టోబర్ 25నుండి నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా పరామర్శిస్తున్నారు. ఇప్పటి వరకు భువనేశ్వరి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు 8,090 కిలోమీటర్లు ప్రయాణం చేశారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా 203మంది అభిమానులు, కార్యకర్తలు గుండెపోటుతో మృతి చెందినట్లు పార్టీ వర్గాలు నిర్ధారించాయి. పరామర్శతో పాటు ప్రతి బాధిత కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున భువనేశ్వరి ఆర్థికసాయం అందించారు. శనివారం ఉదయం మరో ఇద్దరు కార్యకర్తల కుటుంబాల పరామర్శ అనంతరం మొత్తం 94 నియోజక వర్గాల్లో భువనేశ్వరి పర్యటన పూర్తికానుంది. ప్రతి బాధిత కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో అక్టోబర్ 25న ప్రారంభమైన నిజం కార్యక్రమం ఈనెల 13న ఉమ్మడి కృష్ణా జిల్లా, తిరువూరు నియోజకవర్గంలో ముగియనుంది. నిజం గెలవాలి ముగింపు కార్యక్రమానికి భువనేశ్వరి కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు హాజరవుతున్నారు.

### ప్రజల మధ్యనే ఉంటూ...
### సమస్యలు శ్రద్ధగా వింటూ...

ఒకపక్క హెరిటేజ్ వ్యాపార వ్యవహారాలు, ట్రస్టు కార్యక్రమాలు, ఎన్టీఆర్ మోడల్ స్కూలు పనులు చూసుకుంటూనే నిజం గెలవాలి కార్యక్రమాన్ని భువనేశ్వరి నిరంతరంగా కొనసాగించారు. తన పర్యటనలో మహిళలు, పాడి రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. యువత, విద్యార్థులనూ కలిశారు. రైతు కూలీలు, కార్మికులను కలిసి వారి సాధకబాధకాలు విన్నారు. ప్రతి వారంలో నాలుగైదు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో భువనేశ్వరి ప్రజల మధ్యనే గడిపారు. క్షేత్రస్థాయిలో పేద విద్యార్థినులను కలిసి ఇబ్బందులను తెలుసుకున్న భువనేశ్వరి... కలలకు రెక్కలు అనే పథకాన్ని మహిళా దినోత్సవం రోజున ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే విద్యార్థినులకు ప్రభుత్వ గ్యారంటీతో వడ్డీలేని రుణాలు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. కార్యక్రమం ప్రారంభంలో ప్రత్యర్థి పార్టీల నేతలు రాజకీయ విమర్శలు చేసినా భువనేశ్వరి పట్టించుకోకుండా ముందుకు సాగారు.



### భువనేశ్వరి నిజం గెలవాలి సాగింది ఇలా...

| | |
|---|---|
| - కార్యక్రమం నిర్వహించిన రోజులు | - 47 |
| - కొనసాగిన ఫేజ్‌లు | - 14 |
| - నిర్వహించిన పార్లమెంటు నియోజకవర్గాలు | - 25 |
| - నిర్వహించిన అసెంబ్లీ నియోజకవర్గాలు | - 95 |
| - పరామర్శించిన కార్యకర్తల కుటుంబాల సంఖ్య | - 203 |
| - భువనేశ్వరి ఇచ్చిన ప్రసంగాల సంఖ్య | - 150పైన |
| - నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు | - 9 |
| - భువనేశ్వరి ప్రయాణించిన దూరం | - 9,080. |

### నిజం గెలవాలి కార్యక్రమం
## ముగింపు సభ
## వివరాలు

మధ్యాహ్నం 3:30 - 03:35: నెట్టెం రఘురాం(విజయవాడ పార్లమెంటు అధ్యక్షుడు) ప్రసంగం.
3:35 - 03:40: తంగిరాల సౌమ్య(మాజీ ఎమ్మెల్యే) ప్రసంగం
3:40 - 03:45: పోలే శాంతి(తిరువూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్) ప్రసంగం.
3:45 - 03:50: తంబళ్లపల్లి రమాదేవి(తిరువూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి) ప్రసంగం.
3:50- 03:55: యలగల నూకనమ్మ(రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి) ప్రసంగం.
3:55 - 04:00: భూమా స్వాతి(తిరువూరు టౌన్ తెలుగుమహిళ అధ్యక్షురాలు) ప్రసంగం.
సాయంత్రం 4:00 - 4:05: నారా భువనేశ్వరి సభా ప్రాంగణానికి చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తారు.
4:05 - 04:10: కేశినేని చిన్ని(విజయవాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి) ప్రసంగం.
4:10 - 04:15: ముద్రేచ మాధవి ప్రసంగం.
4:15 - 04:20: పంచుమర్తి అనురాధ(టీడీపీ ఎమ్మెల్సీ) ప్రసంగం.
4:20 - 04:25: కొలికపూడి శ్రీనివాసరావు(తిరువూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి) ప్రసంగం.
4:25 - 05:10: నారా భువనేశ్వరి ప్రసంగం

చైతన్యరథం

# ఎన్నికల వ్యూహరచనకు రాష్ట్రస్థాయి కమిటీ

## కూటమి అగ్రనేతల సమావేశంలో నిర్ణయం









- చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతల భేటీ
- హాజరైన పవన్, పురందేశ్వరి, అరుణ్ సింగ్, సిద్ధార్థ సింగ్
- క్షేత్రస్థాయిలో సమన్వయం, ప్రచారం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల బరిలో నిలిచిన కూటమి అభ్యర్థులకు మూడు పార్టీల పొత్తు ప్రయోజనాలు పూర్తిస్థాయిలో సిద్ధించేలా క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయం కుదిర్చే విషయమై ఎన్డీఏ అగ్రనేతలు విస్తృతంగా చర్చించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో ఉండవల్లిలోని నివాసంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, సిద్ధార్థ సింగ్ శుక్రవారం భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు, నేతల సమన్వయం, ఎన్నికల ప్రచారం, భవిష్యత్ కార్యాచరణపై నేతలు చర్చించారు. సుమారు రెండు గంటల పాటు నేతల మధ్య చర్చ జరిగింది. ప్రచారం, ఎన్నికల వ్యవహారాల పరిశీలన, అవసరమైన వ్యూహాలను సిద్ధం చేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని భేటీలో నిర్ణయించారు. మూడు పార్టీల సమన్వయం కోసం బూత్ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు సమావేశాలు పెట్టుకోవాలని నిర్ణయించారు. ఓట్ల బదిలీపై క్షేత్ర స్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నేతలు మంచి సమన్వయంతో వెళ్తున్నారని, ఇది మంచి పరిణామం



అని నేతలు అభిప్రాయపడ్డారు. గోదావరి జిల్లాల్లో జరిగిన కూటమి సభల సక్సెస్ పై సంతృప్తి వ్యక్తం చేసిన నేతలు....ఉమ్మడి సభలు కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సాధ్యమైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే తరహా ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం చేస్తున్న అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్ కు ఉమ్మడిగా ఫిర్యాదులు చేసి, చర్యలు తీసుకునే వరకు పోరాడాలని నిర్ణయించారు. కోడ్ పక్కాగా అమలు చేసేలా...ఎన్నికల సంఘంతో నిరంతరం మాట్లాడుతూ....రియల్ టైంలో సమస్యలను ఈసీ దృష్టికి తీసుకువెళ్లేలా ప్రణాళిక రచించనున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూటమి తరుపున ప్రచారానికి ప్రధాని మోదీతో సహా అమిత్ షా, నడ్డా, రాజ్ నాథ్ సింగ్ వంటి అగ్రనేతలను తీసుకువచ్చే అంశంపైనా చర్చజరిగింది. వారి షెడ్యూల్స్‌కు అనుగుణంగా వీరంతా రాష్ట్రంలో కూటమి గెలుపుకోసం ప్రచారంలో పాల్గొంటారన్నారు. మూడు పార్టీల పొత్తును ప్రజలు స్వాగతించారని....అధికార పార్టీ చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. 25 పార్లమెంట్ సీట్లు, 160 పైగా అసెంబ్లీ సీట్ల గెలుపే లక్ష్యంగా ప్రచారం, ప్రణాళిక ఉండేలా వ్యూహంతో ముందుకు వెళ్లాలని భేటీలో నేతలు నిర్ణయించారు.

# సీఎం ఇంటి పక్కన వంతెనే నిర్మించలేకపోయారు

## ఇక నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారు?

### - క్రిష్టియన్ పేట రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్





తాడేపల్లి(చైతన్యరథం): సీఎం ఇంటిపక్కనే ఉన్న వంతెననే నిర్మించలేకపోయారు, మళ్లీ వైసీపీని గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారని యువనేత నారా లోకేష్ ప్రశ్నించారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి క్రిష్టియన్ పేటలు శుక్రవారం జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ...మంగళగిరికి ఈ ఎన్నికలు చాలా కీలకం. అన్నారు. కార్పొరేషన్ ను మనపై బలవంతంగా రుద్దారు. దీంతో పన్నుల భారం పెరిగింది. కానీ మౌలిక సదుపాయాలను మాత్రం కల్పించలేదు. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో కూడా గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. ఎన్నికల ప్రచారం కోసం కోయంబత్తూరు వెళ్తే అక్కడ కూడా ఏపీ గంజాయి లభిస్తోందని చెబుతున్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో గంజాయికి చెక్ పెడతాం. గంజాయి సరఫరా చేసేవారిని కట్ డ్రాయర్లతో కటకటాల్లో పెడతాం. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా క్రిష్టియన్ పేట వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ల పట్టాలు అందించాలి. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పించాలి. శ్మశానానికి ప్రహరీగోడ నిర్మించాలి. పేదలకు ఇళ్ల నిర్మించాలి. పుష్కరాల సమయంలో ఇళ్లు కోల్పోయిన వారిని ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. లోకేష్ స్పందిస్తూ... అన్ని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానన్నారు. పుష్కరాల సమయంలో ఇళ్ళు కోల్పోయిన వారికి కొంతమందికి ఇళ్లు నిర్మించామని, మిగతా వారికి కూడా న్యాయం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.












తండ్రులు బిడ్డలను భుజాలకెత్తుకుని వచ్చారు. తలులు, పిల్లలు జెండాలు పట్టుకుని వచ్చారు. ఆ తల్లిదండ్రులు నాపై ఉంచిన నమ్మకం చూస్తుంటే సంతోషంగా ఉంది. మీ నమ్మకాన్ని నిలబెడుతాం. నాకు 73 సంవత్సరాలు. కానీ, నా ఆలోచనలు నవ యువకుడి ఆలోచనలే. రాబోయే 25 ఏళ్లలో ప్రపంచంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మీ భవిష్యత్తును బంగారం చేయడమే నా లక్ష్యం. రేపల్లె ఆడపడుచులు వీరవనితలుగా ముందుకొచ్చారు. జన సైనికులు వీరోచితంగా బయటికొచ్చారు. వరద గోదారి ఉధృతి మీలో కనిపిస్తోంది. కాలుపెట్టాలని వైకాపా ప్రయత్నిస్తే సముద్రంలోకి కొట్టుకుపోవడం ఖాయం. కూటమి సభ్యులు, మూడుపార్టీల కార్యకర్తలు రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి పనిచేయాలని నిర్ణయించాం. నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని, పవన్‌మీద అభిమానాన్ని గుర్తు చేసుకుని.. కార్యకర్తలు కలసిరండి. కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్దాం. గతంలో మీరంతా నాపాలన చూశారు. అంతకంటే మెరుగ్గా ప్రగతి సాధించే సత్తా నాది. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణే మా అజెండా. జెండాలు వేరైనా అజెండా ఒక్కటే. విధ్వంసానికి గురైన రాష్ట్రంలో వికాశం ఎంత అద్భుతంగా ఉంటుందో సాధించి చూపిద్దాం. అందుకు నేనే..










# ఉప్పొంగిన జనకెరటం



# ఫోన్ ట్యాపింగ్ తీవ్రనేరం

- బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలి
- ఒంగోలులో ఇద్దరు సీఐలను ఎన్నికల విధుల నుంచి తప్పించాలి
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- పులివెందులలో బీటెక్ రవికి భద్రత కల్పించాలి
- కోడ్ వచ్చినా జగన్ బొమ్మతో ఇళ్లపట్టాలా?
- పెంచన్ల కోసం వచ్చిన వృద్ధుల మరణాలకు సీఎస్, సెర్ప్ సీఈఓలదే బాధ్యత
- ఎన్నికల సంఘానికి టీడీపీ నేతల ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చాలా తీవ్రమైన నేరమన్నారు. ఒంగోలులో టీడీపీ నాయకులపై దాడి జరిగితే తిరిగి టీడీపీ కార్యకర్తలపైనే కేసు నమోదు చేసి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తొత్తులుగా పనిచేస్తున్న సీఐలు లక్ష్మణ్, భక్తవత్సల రెడ్డిలపైనా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)కి ఫిర్యాదు చేశారు. వైసీపీ సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు వ్యాప్తి చేస్తూ మైనారిటీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తప్పుడు సమాచారం, వార్తలు సృష్టించి దుష్ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఎన్నికల కోడ్ వచ్చినా కూడా ఇంకా జగన్ బొమ్మ ఉన్న ఇళ్ళపట్టాలను, కుల ధృవీకరణ పత్రాలను కొంతమంది అధికారులు పంపిణీ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. జనాన్ని ప్రభావితం చేసే ఉన్న ఇళ్లపట్టాల పంపిణీని నిలువరించాలని సీఈఓను కోరారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య, దేవినేని ఉమా మాట్లాడారు.

### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలి: వర్ల రామయ్య

రాష్ట్రంలో ప్రతిపక్ష నేతల ఫోన్‌లు ట్యాపింగ్ చేస్తున్నారని మొదటి నుంచి మేము హెచ్చరిస్తునే ఉన్నామని వర్ల రామయ్య అన్నారు. ఈ విషయంపై విచారణ జరపాలని ఎన్నికల కమిషన్‌కు కూడా మేము గతంలోనే ఫిర్యాదు చేశాం. మా నాయకుల ఫోన్‌లకు ఆపిల్ సంస్థ ఎన్నో సార్లు సెక్యూరిటీ నోటిఫికేషన్ పంపించింది. తాజాగా యువనేత నారా లోకేష్ బాబు ఫోన్ కూడా ట్యాపింగ్‌కి గురవుతోందని ఆపిల్ సంస్థ సెక్యూరిటీ అలర్ట్ నోటిఫికేషన్ పంపింది. పెగాసిస్ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రతిపక్ష నాయకుల ఫోన్లను వైసీపీ ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని గతంలోనే ఫిర్యాదు చేశాం. తిరిగి ఫిర్యాదు చేస్తున్నాం. ఐఫోన్ వినియోగదారులకు సెక్యూరిటీ నోటిఫికేషన్ వస్తుండటంతో జాగ్రత్తలు తీసుకుంటాం. కానీ మిగిలినవారి ఫోన్‌లు ట్యాపింగ్ చేసి వారి కదలికలను అధికార పార్టీ గమనిస్తోందని, దానిని కట్టడి చేయాలని సీఈఓను కోరామని వర్ల రామయ్య తెలిపారు.

### ఈ సీఐలను ఎన్నికల విధుల నుంచి తప్పించాలి...

రాష్ట్రంలో చాలామంది పోలీసు అధికారులు ఇప్పటికీ అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. జగన్ రెడ్డి చెప్పినట్లు నడుచుకుంటే ఇబ్బందులకు గురవుతారని ఎన్ని సార్లు ఎంతమంది అధికారులకు చెప్పినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లవుతోంది. ప్రకాశం జిల్లాలోని సీఐలు లక్ష్మణ్, భక్తవత్సల రెడ్డి.. అధికార పార్టీ నాయకులకు కొమ్మకాస్తున్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేకు సీఐ సెల్యూట్ చేస్తారు.. కానీ ఎమ్మెల్యే కొడుకుకి, కుటుంబసభ్యులకు సీఐ సెల్యూట్ చేయడం ఇప్పుడే చూస్తున్నాం. ఇటువంటి అధికారులు నిష్పక్షపాతంగా ఉంటారనే నమ్మకం ప్రజలకు లేదు. బాలినేని మాటే వేదంలా సీఐ లక్ష్మణ్ పని చేస్తాడని ఒంగోలు నగరం మొత్తం కోడై కూస్తోంది. ఇక ఎమ్మెల్యే చెప్పాడని జైలులో ఉన్న వ్యక్తులపై కూడా కేసు పెట్టిన ఘనుడు సీఐ భక్తవత్సల రెడ్డి. ఈ ఇద్దరు పోలీసు అధికారులు వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారు. వీరు ఒక్క క్షణం కూడా ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి వీలు లేదని వర్ల అన్నారు.

### బీటెక్ రవికి భద్రత కల్పించాలి

మొదటి నుంచి దురుద్దేశంతోనే జగన్‌రెడ్డి వాలంటీరు వ్యవస్థను పెట్టుకున్నాడు. ఇప్పుడు వాలంటీర్లుగా రాజీనామా చేసి ఏజెంట్లుగా మారాలంటూ వాలంటీర్లపై అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న వాలంటీర్లను ఏజెంట్లుగా వినియోగించకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాం. కీలకమైన విషయాల గురించి మాట్లాడాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అపాయింట్మెంట్ కోరాం. కానీ ఆయన మాకు అవకాశం ఇవ్వలేదు. చేసేది లేక ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాము. చిన్న గొడవ అయినా మేము ఈసీకి ఫిర్యాదు చేయాల్సి వస్తోంది. ముఖ్యమంత్రిపై పులివెందుల నుంచి మా పార్టీ తరఫున బీటెక్ రవి పోటీ చేస్తున్నాడు. ఆయనకు భద్రత కల్పించాలి. బీటెక్ రవికి ప్రాణానికి హాని ఉంది.. గన్‌మ్యాన్లు ఇవ్వాలని డీజీపీని కోరాం. అతనికి ప్రాణహాని లేదని కడప ఎస్పీ బదులిచ్చాడు. పులివెందులలో గన్‌మ్యాన్‌లు లేకుండా స్వేచ్ఛగా ఏ వ్యక్తైనా ఎన్నికల ప్రచారం చేశారంటే ఇక రాష్ట్రంలో ఏ అభ్యర్థికి గన్ మ్యాన్‌ల అవసరం లేనట్లే.. రాష్ట్రమంతటా ప్రశాంతంగా ఉన్నట్లేనని వర్ల వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### సీఎస్, సెర్ప్ సీఈవో నిర్ణయాలకు 33 మంది బలి: దేవినేని ఉమా

ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత మచిలీపట్నంలో పోలీసు స్టేషన్‌పై పేర్ని నాని దాడి, ఒంగోలులో బాలినేని అరాచకాలు వంటి ప్రధానంగా 35 సంఘటనలపై ఈసీకి ఫిర్యాదు చేశాం. కానీ ఇప్పటివరకు న్యాయం జరగ లేదు, నిందితులపై చర్యలు లేవు. బందర్‌లో జరిగిన ఘటనపై పేర్ని నాని, ఆయన తనయుడు కిట్టూలపై కేసు పెట్టుంటే ఒంగోలులో బాలినేని అరాచకాలు జరిగేవి కాదు. పింఛన్ల పంపిణీ వ్యవహారంలో సీఎస్ జవహార్ రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి తీసుకున్న నిర్ణయాల వల్ల 33మంది వృద్ధులు మరణించారు. భవిష్యత్తులో పింఛన్ల పంపిణీ సజావుగా సాగాలంటే సెర్ప్ సీఈవోగా మురళీధర్ రెడ్డి ఉండకూడదని ఈసీకి తెలిపామని దేవినేని చెప్పారు.

సీఈఓను కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్, హెచ్‌ఆర్డీ మెంబర్ ఎస్సీ సాహెబ్, తదితరులు ఉన్నారు.

# జగన్ ఆదేశాలతోనే ఫోన్ల ట్యాపింగ్

## మాజీమంత్రి దేవినేని ఆరోపణ

- సహకరిస్తున్న సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు
- ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డికి ఎన్నికల్లో ఓడిపోతానన్న భయం పట్టుకుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి భయం తోనే జగన్ ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగి చూస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేతలు, ఎలక్షన్ కమిషన్ అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ యువనేత నారా లోకేష్ ఫోన్ ట్యాప్ చేసినట్లుగా ఆపిల్ సంస్థ నుంచి భద్రతా హెచ్చరికల సందేశం వచ్చిందన్నారు. 175 నియోజక వర్గాల్లో ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటుచేసుకుని తాడేపల్లి కేంద్రంగా అత్యాధునిక టెక్నాలజీతో ఫోన్లు ట్యాప్ చేయిస్తూ జగన్‌రెడ్డి జనం వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడతున్నాడని దేవినేని మండిపడ్డారు. దీన్ని గతంలోనే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బయట పెట్టినట్లు తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్‌లపై వెంటనే జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

### అధికారుల అండతోనే ఫోన్ ట్యాపింగ్

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కుంభకోణంలో పలువురు అధికారులు జైళ్లకు వెళుతున్నా... జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్న చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ, డీఎస్పీలు నరేంద్రరెడ్డి, రవీంద్రా రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలు ఫోన్ ట్యాపింగ్‌కు సహకరిస్తున్నారని దేవినేని ఉమా ఫైర్ అయ్యారు. ఈ ఫోన్ల ట్యాపింగ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ మాజీఎంపీ కనకమేడల ఫిర్యాదు చేసినట్లు దేవినేని తెలియజేశారు. ఇంతకుముందు కూడా ఫోన్ల ట్యాపింగ్ పై శాసనసభ, శాసనమండలిలో టీడీపీ సభ్యులు ప్రశ్నించినట్లు గుర్తు చేశారు.

### వైసీపీ మంత్రుల ఫోన్లు కూడా ట్యాపింగ్‌లోనే..

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సాఫ్ట్‌వేర్‌తో తాడేపల్లి ప్యాలెస్ నుండి వైసీపీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారన్నారు. వైసీపీ మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, రామచంద్రారెడ్డి, మరికొంత మంది ఎమ్మెల్యేలు తమ ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదన్నారు.వైసీపీ నేతల రహస్య వివరాలను కూడా ఫోన్ ట్యాపింగ్‌లతో జగన్‌రెడ్డి తెలుకుంటున్నారని దేవినేని విమర్శించారు.

### టీడీపీ వర్క్‌షాప్ లో వివరాల చోరీకి యత్నం

ఇటీవల విజయవాడలో జరిగిన టీడీపీ వర్క్‌షాప్ సమాచారాన్ని సేకరించి జగన్‌రెడ్డికి పంపేందుకు కానిస్టేబుల్ విశ్వేశ్వరరావును జగన్ తొత్తులుగా పనిచేస్తున్న ఉన్నతాధికారులు పంపితే అతన్ని టీడీపీ నాయకులు పట్టుకున్నారన్నారు. ఇలా జగన్‌రెడ్డి అధికారులను అడ్డుపెట్టుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. ఇలాంటి చర్యలు దేశ సమగ్రతకు, వ్యక్తుల గోప్యతకు భంగం కలిగిస్తుందని దేవినేని విమర్శించారు.

### ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

ఫోన్ ట్యాపింగ్‌లపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి ధనుంజయరెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ సీతారామాంజనేయులు వెంటనే సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా.. జగన్‌రెడ్డి కోసం ఫోన్ ట్యాపింగ్‌కు సహకరిస్తున్న అధికారులపై ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అధికారులతో రాష్ట్ర ప్రజల వ్యక్తిగత గోప్యతకు భద్రత ఉండదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలన్నారు. ఇటువంటి అధికారులను ఎన్నికల విధులకు దూరంగా ఉంచి రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎన్నికల సంఘాన్ని దేవినేని కోరారు.



చైతన్యరథం

## పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే

# విజనరీ లీడర్ షిప్ అవసరం

- ఏపీని ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నది చంద్రబాబు సంకల్పం
- కోయంబత్తూరు అభివృద్ధికి అన్నామలైని గెలిపించుకోవాలి
- తెలుగు పారిశ్రామికవేత్తలతో యువనేత నారా లోకేష్ ప్రసంగం
- బెంగళూరులో ప్రచారానికి లోకేష్‌ను ఆహ్వానించిన తేజస్వి సూర్య



కోయంబత్తూరు: హైదరాబాద్‌తో పోలిస్తే అభివృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఉన్నప్పటికీ చెన్నయ్ వెనకబడిపోవడానికి విజనరీ లీడర్ షిప్ లేకపోవడమే ప్రధాన కారణమని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరు పార్లమెంటు పరిధిలోని సింగనల్లూరు ఇందిరా గార్డెన్స్‌లో బీజేపీ అభ్యర్థి అన్నామలైకి మద్దతుగా తెలుగు పారిశ్రామికవేత్తలతో శుక్రవారం యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి అన్నామలైని మంగళగిరి చేనేతలు నేసిన ప్రత్యేక శాలువతో లోకేష్ సత్కరించగా, కోయంబత్తూరు శాలువాతో అన్నామలై యువనేతను సత్కరించారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ లేకపోవడంతో ఇక్కడ అభివృద్ధి కుంటుపడింది. గతంలో ప్రఖ్యాతిగాంచిన అంబాసిడర్ కార్లు ఇక్కడ తయారయ్యేవి. ఒక్క ఆటోమొబైల్ ఇండస్ట్రీ తీసుకురావడానికి ఎంత కష్టపడాలో నాకు తెలుసు. కియా విషయంలో తమిళనాడు పోటీ పడినా ఆనాడు మేం ఏపీకి ఆపరిశ్రమను తీసుకొచ్చాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లుగా సరైన నాయకుడు లేని కారణంగా పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయి. పారిశ్రామిక పెట్టుబడుల విషయంలో ఏపీకంటే తమిళనాడు, కర్నాటక, ఒడిశా రాష్ట్రాలు ప్రస్తుతం ముందున్నాయని లోకేష్ అన్నారు.

### ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాలు తేలిక కాదు

భారతదేశ ఆర్థికవ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడానికి ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారు. ఏపీ ఎకానమీని ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా నాయకుడు చంద్రబాబు సంకల్పం. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాలు తేలిక కాదు. ఐపీఎస్ పదవిని త్యాగం చేసి అన్నామలై రాజకీయాల్లోకి వచ్చారు. కోయంబత్తూరులో ఇన్ ఫ్రా, డ్రింకింగ్ వాటర్ సమస్యల పరిష్కరించాల్సి ఉంది. హ్యాండ్ లూమ్,పవర్ లూమ్, ఫౌండ్రీ పరిశ్రమను అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇందుకోసం అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాబట్టాలంటే అన్నామలై లాంటి పోరాటయోధుడు కోయంబత్తూరుకు అవసరం. విజనరీ లీడర్ అన్నామలై ద్వారా కోయంబత్తూరు 2.0 అభివృద్ధి సాధ్యం. ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి అన్నామలైని గెలిపించుకోవాల్సి ఉంది. రాబోయే ఎన్నికల్లో ప్రతిఓటు కీలకమైనది. ఈ ఎన్నికలు దేశానికి, తమిళనాడు భవిష్యత్తుకి ముఖ్యమైనవి. కోయంబత్తూరు సమస్యల పరిష్కారంతోపాటు వేగవంతంగా అభివృద్ధి చెందాలంటే బలమైనగొంతుక అవసరం. ఈ ఎన్నికల్లో అన్నామలై ఘనవిజయం సాధించి పార్లమెంటులో అడుగుపెడతారని నేను బలంగా నమ్ముతున్నాను. అన్నామలై ఎంపీగా ఎన్నికయ్యాక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అభివృద్ధిలో కోయంబత్తూరును కొత్తపుంతలు తొక్కించగలరన్న ఆశాభావాన్ని లోకేష్ వ్యక్తం చేశారు.

## బెంగళూరులో ప్రచారానికి లోకేష్ రావాలి

**- తేజస్వి సూర్య**

బెంగుళూరు సౌత్ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడు తూ అభివృద్ధిపై అన్నామలైకి ప్రత్యేకమైన ఐడియాలజీ ఉంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం కోయంబత్తూరు వైపు చూస్తోంది. ఇక్కడ ప్రజలు ప్రత్యామ్నాయ నేత కోసం ఎదురుచూస్తున్నారు. ఏపీ యువనేత నారా లోకేష్ మా నియోజకవర్గంలో ప్రచారానికి రావాలని కోరుతున్నాను. కోయంబత్తూరులో అన్నామలై చారిత్రా త్మక విజయం సాధించబోతున్నారు. యువమోర్చా నేత అమరప్రసాద్‌రెడ్డి ఇక్కడ ఒక యోధుడిలా పోరాడుతు న్నారు. గత ఎన్నికల్లో మా నియోజకవర్గంలో 53 శాతం మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. చదువుకున్నవారు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకపోవ డం విచారకరం. ఈనెల 19వతేదీన జరిగే ఎన్నికల్లో అన్నామలైకు మద్దతుగా యువత ఓట్లరూపంలో సంఘీభావం తెలపాలని కోరారు.

## కోయంబత్తూరు అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

**- అన్నామలై**

బీజేపీ అభ్యర్థి అన్నామలై మాట్లాడుతూ... కోయంబత్తూరు అభివృద్ధిలో ప్రభుత్వ పాత్ర చాలా తక్కువగా ఉంది. షణ్ముగంశెట్టి ఆర్థికమంత్రిగా ఉన్నపుడు ఇక్కడ సమస్యలపై దృష్టి సారించారు. ప్రస్తుతం అర్బన్ ఇన్ఫ్రాపై దృష్టిసారించాల్సి ఉంది. రాబోయే 20 ఏళ్లలో కోయంబత్తూరు అభివృద్ధికి 140 అంశాలతో డాక్యుమెంట్ రూపొందించాను.
దేశంలో ఎక్కడా లేనివిధంగా కోయంబత్తూరులో 300 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఎన్ఐఏ ప్రాంతీయ కార్యాలయం, నార్కొటిక్ బ్యూరో కార్యాలయం ఉంది. కేరళ బార్డర్‌లో ఉండటంతో ఇక్కడ డ్రగ్స్ రవాణా సవాల్‌గా మారింది. నారా లోకేష్ పాదయాత్ర ద్వారా ఏపీలో సమస్యలపై అధ్యయనం చేశారు. చంద్రబాబు అధికారం చేపట్టి ఏపీ పునర్నిర్మాణం చేస్తారు. రాబోయే రోజుల్లో కోయంబత్తూరు అభివృద్ధికి వారి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నామలై పేర్కొన్నారు.















# జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## ఉమ్మడి క్రిష్ణా జిల్లాను కష్టాల్లో ముంచాడు

- వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర
- మరో మోసం చేయడానికి జగన్‌రెడ్డి బస్సుయాత్ర
- అమలుకు నోచుకోని 85శాతం గత హామీలు
- జిల్లాకు ఇచ్చిన 22 హామీల్లో 95% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర రేపు ఉమ్మడి క్రిష్ణా జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జిల్లాలో మొదటి రోజు పర్యటనలో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బస్సు యాత్ర పర్యటన చేపట్టనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్ధాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

### *విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి*

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్‌రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

### *స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం*

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే(0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468హామీలను(97.50 శాతం) జగన్‌రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

### *క్రిష్ణా జిల్లాను కష్టాల్లో ముంచాడు*

గత పాదయాత్రలో ఉమ్మడి క్రిష్ణా జిల్లాకు సంబంధించి జగన్‌రెడ్డి మొత్తం 22హామీలివ్వగా అందులో గత ఐదేళ్లలో ఒక్కహామీని మాత్రమే నెరవేర్చారు. అంటే 95 శాతం హామీలు అమలుకు నోచుకోలేదు. క్రిష్ణా జిల్లాకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. కల్లుగీత కార్మికులను ఆదుకుంటాం. కుమ్మరి కుటుంబాలకు మట్టిపై చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తాం, వారిని ఆర్థికంగా ఆదుకుంటాం.
2. నీరు-చెట్టు పథకంలో అవినీతిని అరికడతాం, ఉపాధి కూలీలను ఆదుకుంటాం.
3. నూజివీడు ట్రిపుల్ ఐటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.
4. నీరు-చెట్టు కింద ఇసుక, మట్టి అక్రమ తరలింపును అడ్డుకుంటాం.
5. డెల్టా షుగర్స్ మూసివేతతో రోడ్డునపడ్డ రైతులను ఆదుకుంటాం. డెల్టా షుగర్స్ తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.
6. ఎన్టీయార్ సొంతూరు నిమ్మకూరును అన్ని విధలా అభివృద్ధి చేస్తాం.
7. 4800ఎకరాల్లో బందర్ పోర్ట్ కడతాం. అసెంబ్లీ మొదటి సమావేశాల్లోనే చట్టం తీసుకోస్తాం
8. బందరు పోర్ట్‌కు భూములిచ్చిన రైతులను ఆదుకుంటాం.
9. బందర్‌లో ఇమిటేషన్ జ్యూవెలరీ కార్మికులను ఆదుకుంటా
10. భెల్ కంపెనీ బాధితులను ఆదుకుంటం
11. మచిలీపట్నంలో భూ కబ్జాలను అడ్డుకుంటాం.
12. గుడివాడలో తాగునీటి సమస్య లేకుండా చేస్తా
13. సబ్సిడీపై ఆవులు, గేదేలు ఇస్తాం
14. ఇనాం భూములను రక్షిస్తాం.
15. పారదర్శకంగా నీరు-చెట్టు పథకం అమలుచేస్తాం
16. మట్టి, ఇసుక, గ్రావెల్ తవ్వకాలకు చెక్
17. చెరువుల ఆక్రమణకు అడ్డుకట్ట వేస్తాం
18. కోల్లేరుపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిని ఎమ్మెల్సీగా నియమిస్తాం.
19. కోల్లేరు కాంటూరు హద్దులపై రీ సర్వే చేయిస్తాం.
20. ఉప్పుటేరు ముఖద్వారంవద్ద రెగ్యులేటర్ నిర్మిస్తాం.
21. కలిదిండి మండలంలో పెదలంక డ్రైన్ మీద గతంలో ఉన్న అండర్‌టన్నెల్‌కు గేట్లుఏర్పాటు చేస్తాం.

### *ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?*

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా ఉమ్మడి క్రిష్టా జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు. మద్యపానాన్ని నిషేధించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. పింఛన్లు, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా వంటి ఇతర పథకాల్లో పలు షరతులు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## టూకీగా..

### నెల్లూరు జిల్లాలో రాజీనామా చేసి టీడీపీలో చేరిన 40 మంది వాలంటీర్లు

నెల్లూరు: ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొనరాదని ఈసీ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వైసీపీ ప్రచారంలో పాల్గొనాలని అధికార పార్టీ నేతలు ఎక్కడికక్కడ ఒత్తిడి తెస్తున్నారు. నెల్లూరు జిల్లాలో మాత్రం సీన్ రివర్స్ అయింది. భారీ సంఖ్యలో వాలంటీర్లు టీడీపీలో చేరారు. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడువలూరు మండలంలో 40 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వీరంతా టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. చంద్రబాబుపై నమ్మకంతోనే టీడీపీలో చేరామని వారు చెప్పారు.

### మూడు రోజుల సీబీఐ కస్టడీకి కవిత

*- ఢిల్లీ కోర్టు ఆదేశం*

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఏప్రిల్ 15వ తేదీ వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15న ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఢిల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరగా.. కేవలం మూడు రోజుల కస్టడీకి మాత్రమే కోర్టు అనుమతించింది. లిక్కర్ కేసులో కవిత పాత్ర, వంద కోట్ల ముడుపుల వ్యవహారం, సౌత్ గ్రూప్, భూముల వ్యవహారంపై కవితను సీబీఐ ఎంక్వైరీ చేయనుంది. మరోవైపు ఈ కేసులో మాజీ ఆడిటర్ బుచ్చిబాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా, ఆయన వాట్సప్‌లో చేసిన చేటాకు అనుగుణంగా కవిత విచారణ సాగబోతోంది. కాగా ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను సీబీఐ అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కవిత వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టి వేసింది. తనను అరెస్ట్ చేయడం, తనను ప్రశ్నించడం రెండు అంశాలపై ఆమె రెండు పిటిషన్లు వేశారు. ఈ రెండు పిటిషన్లను కోర్టు కొట్టివేసింది.

### భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను మూటకట్టుకున్నాయి. అమెరికాలో అంచనాలకు మించి ద్రవ్యోల్బణం నమోదు కావడంతో... కీలక వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించడంపై అనుమానాలు నెలకొన్నాయి. ఇది ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో, ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 793 పాయింట్లు కోల్పోయి 74,244కి పడిపోయింది. నిఫ్టీ 234 పాయింట్లు నష్టపోయి 22,519కి దిగజారింది. దాదాపు అన్ని సూచీలు నష్టపోయాయి.

### ఇంటి కోసం తోలించిన ఇసుకలో శవం!

చీరాల: ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక మాఫియా రెచ్చిపోతోందనడానికి ఈ ఘటనే ఉదాహరణ. శ్మశానాలను సైతం వదలకుండా అర్ధరాత్రి వేళ ఇష్టారాజ్యంగా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరు పాలెంలో ఇంటి నిర్మాణం కోసం ఇసుక తోలిస్తే శవం బయటపడిందని భవన యజమానురాలు పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసుల కథనం ప్రకారం... పద్మనాభం పేటలో నివాసముంటున్న కాగితాల లక్ష్మి నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టారు.

బేస్ మట్టం పూడ్చేందుకు స్థానిక వ్యాపారులతో మాట్లాడి ట్రాక్టర్లతో ఇసుక తోలించారు. ఇంటి పని కోసం వచ్చిన కూలీలు బేస్ మట్టాన్ని ఇసుకతో నింపేందుకు ఇసుక తీస్తుండగా అందులో పురుషుడి శవం బయటపడింది. దీంతో భయాందోళనకు గురైన కూలీలు విషయాన్ని ఇంటి యజమానికి తెలియజేశారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మొండెం మాత్రమే ఉండటంతో జేసీబీతో ఇసుక తవ్వే క్రమంలో తల ఊడిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## వచ్చేనెల పింఛన్లలో ఇబ్బందులు రానీయొద్దు

*- సీఎఫ్‌డీ వినతి*

విశాఖపట్నం: ఈ నెలలో పింఛన్ల కోసం వయోవృద్ధులు ఇబ్బంది పడ్డ పరిస్థితులను వ్చే నెలలో రానీయొద్దని సిటిజన్స్ ఫ్రమ్ డెమొక్రసీ (సీఎఫ్‌డీ) కోరింది. విశాఖపట్టణంలో అ సంస్థ ప్రతినిధులు నిమ్మగడ్డ రమేష్ కుమార్, ఎల్వీ సుబ్రహ్మణ్యం శుక్రవారం ఎన్నికల పరిశీలకులు శ్రీరామ్ మోహన్ మిశ్రాను కలిశారు. వచ్చే నెల పింఛన్ల విషయంలో తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. వచ్చే నెలలో కూడా పింఛన్ల విషయంలో ఇబ్బంది కలిగితే అందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ సలహాదారులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చూడాలని వారు కోరారు. ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. రాజీనామా చేసిన వాలంటీర్లు ఎన్నికల ఏజెంట్లుగా అనుమతించవద్దని కోరారు. అలా అయితే ఎన్నికలు స్వేచ్ఛగా జరిగే అవకాశం ఉండదని వివరించారు. ఎన్నికల్లో ధనం, మద్యాన్ని సమూలంగా అరికట్టాలని కోరారు. ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న టీచర్లను రాష్ట్ర ప్రభుత్వం దూరం పెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అనంతరం సంస్థ ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యం అంటే అందరికీ సమాన అవకాశాలు దక్కడమని సంస్థ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఎన్నికల సమయంలో ఈసీ ఇచ్చిన ఆదేశాలే శిరోధార్యమని చెప్పారు. వైకాపాలో కొందరు నాయకులు ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాటించడం లేదు. సీఎఫ్‌డీ విమర్శించడం శోచనీయం. ఈ పద్ధతి మార్చుకోవాలి.

వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియకు మాత్రమే దూరంగా ఉంచారని, రాజీనామా చేసిన వారిని మళ్లీ తీసుకుంటామనడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఫోరం ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ అన్నారు. వాలంటీర్లు పోలింగ్ బూత్‌లో ఉంటే ఎన్నికలు సజావుగా జరగవని ఈసీకి చెప్పామన్నారు. వాలంటీర్లపై మాకు సానుభూతి ఉంది. వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని మేం కోరలేదు. వాలంటీర్ల ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూడటాన్నే మేం వ్యతిరేకిస్తున్నాం. అధికార, ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగవద్దని వాలంటీర్లను కోరుతున్నాం. వాలంటీర్లను ప్రధాన సమస్యగా సృష్టించడాన్ని సీఎఫ్‌డీ వ్యతిరేకిస్తోంది. రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లకు చేరుతున్నాయి. ఒక్కొక్కరిపై సుమారు రూ.2 లక్షల అప్పు ఉంది. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యత సాధించాలి. ప్రభుత్వ సలహాదారులు ఏదైనా పార్టీకి ప్రచారం చేయవచ్చా? వాళ్లు ప్రభుత్వం నుండి వేతనం తీసుకుంటున్నారు. సమయం, సందర్భం మేరకు కచ్చితంగా ఉండాలని సీఈవోను కోరామని నిమ్మగడ్డ తెలిపారు.

## నేటినుంచి బాలకృష్ణ ఎన్నికల ప్రచారం

అమరావతి: టీడీపీ అగ్రనాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం నుంచి 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర' పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం రాయలసీమలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఏప్రిల్ 19న హిందూపురం తెలుగుదేశం అభ్యర్థిగా బాలకృష్ణ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆ తరువాత ఈనెల 25 నుంచి ఉత్తరాంధ్రలో ప్రచారం నిర్వహించనున్నారు.




## మరో రెండు నెలల్లో టెస్లా.. నమ్మకంతో ఎదురుచూస్తుంటామన్న లోకేష్

*- మస్క్ గతంలో చంద్రబాబును కలిశారని గుర్తు చేసిన యువనేత*

*- అప్పటి ఫోటోను ఎక్స్‌లో పంచుకున్న వైనం*

అమరావతి(చైతన్యరథం): ప్రపంచస్థాయి విద్యుత్ వాహనాల తయారీ సంస్థ టెస్లా రాకకోసం ఎదురుచూస్తున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ త్వరలో భారత్ లో పర్యటించనున్నారు. సుదీర్ఘకాలంగా భారత్ లో టెస్లా రంగప్రవేశం కోసం ఎదురుచూస్తున్న ఎలాన్ మస్క్.. తమ సంస్థకు భారత ప్రభుత్వం భారీగా రాయితీలు ఇవ్వాలని ఆశిస్తున్నారు. ఈసారి తన కోరిక నెరవేరుతుందని మస్క్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన భారత్ పర్యటన అత్యంత ప్రాధాన్యతా అంశంగా మారింది. భారత్ లో టెస్లా పరిశ్రమ స్థాపన ఈసారి దాదాపు ఖాయంగా కనిపిస్తుండగా, ఆ పరిశ్రమ కోసం రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడే పరిస్థితి నెలకొంది.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఓ అడుగు ముందుకేసి గతంలో ఎలాన్ మస్క్... నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "హాయ్ ఎలాన్ మస్క్.. మీరు భారత్ పర్యటనకు వస్తున్నారని తెలిసింది... ఇది ఎంతో ఆనందం కలిగించే విషయం. 2017లో మీరు చంద్రబాబుతో సమావేశం అయిన సంగతిని ఇప్పుడే మా బృందానికి గుర్తుచేశాను. అ సమయంలో మీరు మా రాష్ట్రంలో పెట్టుబడికి చాలా ఆసక్తి చూపారు. నికార్సయిన నైపుణ్యం ఉన్న యువత, అపారమైన సహజవనరులతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు సరైన గమ్యస్థానం. మీ విద్యుత్ వాహన పరిశ్రమ స్థాపనకు మా రాష్ట్రం కచ్చితంగా వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఇప్పటి నుంచి మరో రెండు నెలల్లో టెస్లా వస్తుందన్న నమ్మకంతో ఎదురుచూస్తుంటాం" అంటూ లోకేష్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అంతేకాదు, చంద్రబాబు, మస్క్ భేటీకి సంబంధించిన ఫొటో కూడా పంచుకున్నారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### నేను.. వింటున్నాను!?

# కళంకితులను తప్పించాల్సిందే..!!

ఆధునిక సమాజంలో రాజకీయాలు నేరమయమై ప్రజాస్వామ్యం మనుగడ ప్రమాదంలో పడుతుందేమోననే ఆందోళన కలిగిస్తోంది. అవినీతిపరులైన అధికారులు, నాయకుల బారినుంచి రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఎలాగన్న మీమాంసలోకి సమాజం నెట్టబడుతోంది. చట్టంముందు అందరూ సమానమేనని చెప్పుకోవడం తప్ప అది ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదు. జనస్వామ్యం మనుగడ సంక్షోభంలో పడినా దానిని ఎవరూ, ఏ దశలోనూ పట్టించుకోవడం లేదు.

-మన్నవ సుబ్బారావు

## మాటకు మాట

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చేయమని కూటమి నేతలు
ధైర్యంగా చెప్పగలరా?: మంత్రి బొత్స





# వినుకొండలో ఘనంగా జయహో బీసీ

**పాల్గొన్న కూటమి ముఖ్య నేతలు - బీసీల రక్షణ, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని స్పష్టీకరణ**



వినుకొండ (చైతన్యరథం): టీడీపీ పాలనలో బీసీల సంక్షేమం కోసం కార్పొరేషనతో పాటు రుణాలు, చేతి వృత్తుల పరికారాలు, చంద్రన్న బీమా, విద్యార్థులకు గురుకుల స్థాయి విద్య, విదేశీ విద్య, ఇలా 30 రకాల పథకాలు అమలు చేసిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పలు పథకాలను రద్దు చేయడంతో పాటు బీసీల రాజకీయ రిజర్వేషన్లను హరించిందన్నారు. శుక్రవారం వినుకొండలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి సభ్యులతో కలిసి జీవీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీల రక్షణ, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం, 50 ఏళ్లకే పెన్షనతో పాటు రద్దు చేసిన పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకొస్తే బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో 26 మంది బీసీల హత్య చేశారని, 750 మందికి పైగా తప్పుడు కేసులు నమోదు చేశారని, 2,500 మందికిపైగా దాడులకు పాల్పడ్డారని అన్నారు. బడుగులకు విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యం కల్పించి తోడుగా నిలిచిన పార్టీ టీడీపీ అని అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటినుంచి బీసీల జీవితాలు ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని, స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతంకి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, బీసీ నాయకులు మేడం రమేష్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నిశ్శంకర శ్రీనివాసరావు, కొంజేటి నాగ శ్రీను, బీజేపీ నాయకులు లెనిన్, బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క పంచాయితీలో ఇన్ని సమస్యలా?

**మీ తలరాతలు కాదు.. ప్రజల బతుకు రాతలు మారాలి - టీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి" ఆవేదన**

చంద్రగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఏ పంచాయితీలో పర్యటించిన, ప్రజల సమస్యల్ని గురించి ఆరా తీసిన ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం "మహిళా శక్తికి అండగా" కార్యక్రమాన్ని స్థానిక మహిళలతో కలిసి తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయితీ, ధనలక్ష్మి నగర్‌లో నిర్వహించారు. పలు సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజ్ సమస్య, ఎన్నికల ముందు హడావిడిగా మొదలు పెట్టి సగంలో వదిలేసిన అభివృద్ధి పనులు, 20 ఏళ్లకు ముందు వేసిన రోడ్లలో గోతులు, అవిలాల చెరువులో గంజాయి బ్యాచ్ ఆగడాలు వంటి సమస్యలు పులివర్తి సుధారెడ్డికి తెలిపారు. అంతే కాకుండా గత ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇచ్చిన హామీలు గురించి ప్రస్తావించారు. కాలువ పోరంబోకు స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లకు బ్యాంకు రుణాలు మంజూరు చేయిస్తానని విస్మరించారని అన్నారు. 5 ఏళ్లుగా ఇంటి పన్నులు గురించి మాట్లాడని వాళ్లు ప్రస్తుతం ఇష్టం వచ్చినట్లు పన్నులు భారం మోపుతున్నారని చెప్పారు. 2019లో పులివర్తి నాని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సొంత నిధులతో తాగునీటి కోసం బోర్ వేయించారని అ బోరు నీరు ధనలక్ష్మి నగర్ వాసులు దాహార్తిని తీరుస్తుందని అన్నారు. బోరు వేయనీయకుండా వైసీపీ నేతలు అడ్డుకున్న అంశాన్ని ప్రస్తావించారు. స్థానికుల సమస్యలు విన్న పులివర్తి సుధారెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒక్క పంచాయితీలో ఇన్ని సమస్యలా ? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 4 పదవులు అనుభవిస్తూ ఏ ఒక్క పంచాయితీని పట్టించుకోకుండా ఉండడం ఏమిటని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ప్రశ్నించారు. పదవులతో



మీ తలరాతలు కాదు.. ప్రజల బ్రతుకులు మారాలి అని హితవు పలికారు. తాయిలాలపై ఉండే శ్రద్ధ అభివృద్ధి పై కేంద్రీకరించి ఉంటే నిన్ను నమ్మి ఓట్లు వేసిన పేద ప్రజల బ్రతుకులు మారేవని అన్నారు. డబ్బు పై అంత వ్యామోహం ఏమిటి అన్నా అంటూ నిలదీశారు. ఇంటింటి ప్రచారం నా భర్త పులివర్తి నాని కూడా సమస్యలు సేకరించారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం పై ఆయన అధ్యయనం మొదలు పెట్టారని చెప్పారు. మౌళిక వసతుల కల్పన కు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విడతల వారిగా ప్రతి సమస్య పరిష్కరిస్తారని పులివర్తి సుధారెడ్డి హామీ ఇచ్చారు. 10 ఏళ్లలో దాదాపు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయామని అన్ని పరిస్థితులు చక్కబడుతాయని ఆమె భరోసా ఇచ్చారు. పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రానున్న ఎన్నికల్లో గెలుపు కూటమిదే

**- రాజమహేంద్రవరం 3వ డివిజన్‌లో ఆదిరెడ్డి ఇంటింటి ప్రచారం**



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచేది కూటమేనని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అన్ని చర్యలు చేపడుతుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 3వ డివిజన్‌లో రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీను, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు జక్కంపూడి అర్జున్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సదరు డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరిని గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోతో పాటు రాజమండ్రి అభివృద్ధికి తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలతో ముద్రించిన మ్యానిఫెస్టోను ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలకు అందచేసి వివరించారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఏనాడో బాటలు వేసిందని, జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలంతా కష్టాలు పడ్డారన్నారు. ఆ కష్టాలన్నీ తొలగిపోవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. దాని కోసం ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నగరంలో చేసిన సుందరీకరణను అభివృద్ధి అని చెప్పుకుంటూ వైకాపా అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రజలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వారు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి అంటే శాశ్వతంగా నిలిచి ఉండాలి కానీ గాలి వానకు కొట్టుకుపోకూడదన్నారు. మంచి చేసేది ఎవరు... చెడు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమికి అధికారం ఇచ్చి వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే విజయం

**- నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారం**



నెల్లూరు (చైతన్యరథం): ఏపీలో సైకో పాలన సాగుతుందని జగన్మోహన్ రెడ్డికి విధ్వంస పాలన తప్ప ఏమీ చేతకాదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ లో పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... . వైసీపీ పాలనతో జనం విసుగు చెందారని ఇక సైకో పాలన వద్దనుకొని సైకిల్ పాలన రావాలని అంతా కోరుకుంటున్నారన్నారు. సంక్షేమ పథకాల పేరిట ఉదయం బటన్ నొక్కి సాయంత్రం మద్యం విక్రయాల రూపంలో దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కట్టే పరిస్థితి అసలు లేనేలేదని ఎద్దేవా చేశారు. దోపిడీ చేయడం తప్ప జగన్ ఏపీ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. చెత్తపై పన్ను వేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఒక్కఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్... ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతిఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ బాధితులకు పరిటాల శ్రీరామ్ పరామర్శ

**- దేవుడి దయవల్ల ఎవరికీ ప్రాణాపాయం లేదు**

**- అందరూ ధైర్యంగా ఉండాలి..**

**అండగా ఉంటామని భరోసా**



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గం కనగానపల్లి మండలం కుర్లపల్లి గ్రామంలో జరిగిన ఫుడ్ పాయిజన్ బాధితులకు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అండగా నిలిచారు. కుర్లపల్లి గ్రామంలో శ్రీరాముడు విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం, తాగునీటి పంపిణీ చేపట్టారు. అయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వందల మందికి ఫుడ్ పాయిజన్ అయింది. బాధితులను ధర్మవరం, అనంతపురం ప్రభుత్వాసుపత్రులకు, కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. ఈ సంఘటనలో చాలామంది అస్వస్థకు గురయ్యారు. కానీ ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో ఎంతో సందడిగా జరిగిన విగ్రహ ప్రతిష్టలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని శ్రీరామ్ అన్నారు. ఇందులో బాధితులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని కచ్చితంగా వారికి ఎలాంటి అవసరం అయినా మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

చైతన్యరథం

# చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

- నిబంధనలు, వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు - శృంగవరపుకోటలో శ్రీభరత్, కోళ్ల లలిత కుమారిల ఎన్నికల ప్రచారం



శృంగవరపుకోట (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి ప్రజలను నిండా ముంచేసిందని టీడీపీ నేతలు విశాఖపార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీ భరత్, శృంగవరపుకోట నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి వ్యాఖ్యానించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారు... ఎస్.కోట మండలం, ఎస్.కోట టౌన్ శ్రీనివాస కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు రూ.1500 ఆర్థిక సాయం, తల్లికి వందనం పేరుతో ఏడాదికి ప్రతి బిడ్డకు రూ.15,000, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు రూరల్ ప్రాంతాల్లో ఉచిత బస్సు ప్రయాణం సదుపాయాల్ని కల్పిస్తామన్నారు. యువగళం నిధి ద్వారా నిరుద్యోగులకు రూ.3000 భృతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, ఇంటింటికీ తాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ తో పేదలను సంపన్నులను చేసే పీ4ను అమలు చేస్తామన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్ అవినీతికి పాల్పడుతూ పెద్దఎత్తున ఆస్తులు సంపాదించారని అన్నారు. దేశంలోనే ఏపీకి రాజధాని లేని ప్రాంతంగా మారిపోయిందని, పెట్టుబడులు లేవు, ఉద్యోగులు, ఉపాధి లేకపోవడంతో యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారు. ఇంతటి దౌర్భాగ్యానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే ఒక్కడేనని అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో వైసీపీ నాయకులు అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. సైకో కంటే దారుణంగా జగన్ పాలన ఉందని, ఈ పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాక్షస రాజ్యాన్ని తలపిస్తున్న జగన్ పాలన

- గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి
- శ్రేణులకు దిశానిర్దేశం చేసిన తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): జగన్ పాలన రాక్షస రాజ్యాన్ని తలపిస్తూ... రాష్ట్రం రావణ కాష్టంలా తయారైందని కురు పాం నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గంలోని కోట ప్రాంగణంలో ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి శత్రుచర్ల విజయరామ రాజు పాల్గొన్నారు. అనంతరం జగదీశ్వరి మాట్లాడు తూ... వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు తీసుకోవాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశన మైందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈనెల 21వ తేదిన నామినేషన్ దాఖలు చేస్తానని ఆరోజు ఎన్డీయే కూటమి సభ్యులంతా వచ్చి తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేశ్ చంద్ర దేవ్, మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు ప్రదీప్ కుమార్ దేవ్ పాల్గొన్నారు.

## గిరిజనులకు ఏం చేశావు జగన్ రెడ్డీ?

- టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



తెనాలి (చైతన్యరథం): గిరిజనులకు గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం తెనాలి పట్టణంలో జరిగిన గిరిజన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిలుగా గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్, తెనాలి అసెంబ్లీ ఉమ్మడి పార్టీల అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేడా రామకృష్ణ మాటాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదు ఏళ్ల కాలంలో రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు, కుంభకోణాలు తప్ప సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ కనిపించలేదన్నారు. రాష్ట్రంలో అధికారం చలాయిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం... ఏ ఒక్క రోజు కూడా సంక్షేమం, అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతూ... అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, రాష్ట్రానికి ఏం చేశారని సామాజిక బస్సు యాత్ర కొనసాగిస్తున్నాడని రామకృష్ణ ప్రశ్నించారు. వైసీపీ గిరిజన ప్రజా ప్రతినిధులు ఉత్సవ విగ్రహంలా ఉన్నారని, వారికి సరైన అధికారాలు ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని మేడా రామకృష్ణ కోరారు.

## బీసీల ద్రోహి జగన్‌రెడ్డీ

- బీసీల బంధువుడు చంద్రన్న... - టీడీపీతోనే బలహీనవర్గాల అభ్యున్నతి
- జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): జనాభాలో సగానికి పైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి టీడీపీ ఎప్పుడూ అండగా నిలిచిందని, పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే బీసీలను పార్టీ వెన్నుతట్టి ప్రోత్సహించిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని నల్లచెరువు మెయిన్ రోడ్డులో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి గుంటూరు కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... బడుగులకు విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యం కల్పించి తోడుగా నిలిచిన పార్టీ టీడీపీ అని అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటినుంచి బీసీల జీవితాలు ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని, స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతంకి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని మండిపడ్డారు. బీసీలకు చెందిన 8 వేల ఎకరాల అసైన్డ భూముల్ని బలవంతంగా లాక్కున్నారని మాధవి ధ్వజమెత్తారు. విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలు, ఆదరణ లాంటి ఆర్థికాభివృద్ధి పథకాలు సహా 30 బీసీ పథకాలు రద్దు చేసి బడుగుబలహీన వర్గాల పొట్టగొట్టారని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో 26 మంది బీసీల హత్య చేశారని, 750 మందికి పైగా తప్పుడు కేసులు నమోదు చేశారని, 2,500 మందికిపైగా దాడులకు పాల్పడ్డారని అన్నారు. జగన్‌రెడ్డి బీసీల కోసం 56 కార్పొరేషన్లు పెట్టామని గొప్పగా చెప్పినా... ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని దీంతో కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారని అన్నారు. ఏపీఐఐసీ, టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ సంస్థలకు ఛైర్మన్లుగా చంద్రన్న హయాంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలు ఉంటే... ఇప్పుడు అన్నింటినీ సొంత వారితో నింపుకున్నారని మాధవి నిప్పులు చెరిగారు. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పురోగతి సాధించేలా తాము చర్యలు తీసుకుంటామని మాధవి పేర్కొన్నారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం..సంపద సృష్టి లేనే లేదు

- ఎన్నికల ప్రచారంలో పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు విమర్శ



విజయనగరం (చైతన్యరథం): ఈ వైకాపా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని, సంపద సృష్టి లేనే లేదని, దానివల్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారని పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయనగరం పట్టణం 11వ డివిజన్ లో ఘోషా ఆసుపత్రి ఏరియా, తోట వీధి, అంబటిసత్రం, అశోక్ నగర్, తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం విజయనగరం శాసనసభ తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడాలని, అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న, శాంతిభద్రతలు బాగుండాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, అందుచేత సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎంపీగా గెలిపించాలని, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

అనంతరం అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుండి విశేష స్పందన వస్తున్నదని, ప్రజలందరూ ఎన్డీయే కూటమికి వారి పూర్తి మద్దతును తెలుపుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ కలిసి నిర్వహిస్తున్న సభలు దిగ్విజయం కావడం చూసి వైకాపా నాయకుల్లో టెన్షన్ మొదలైందని, రాబోయేది ప్రజా ప్రభుత్వమని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రాన్ని గాడిలో పెడతారని, అయిదేళ్లుగా ప్రజావ్యతిరేక పాలనతో విసిగిన ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ వైకాపా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని, అది లేకపోతే సంపద సృష్టి ఉండదని, దానివల్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేవారిని కక్షసాధింపు రాజకీయాలు చేయడం, వేధింపులకు గురిచేయడం వంటి అరాచకపాలన తప్ప ప్రజాపాలన చేతకాని ప్రభుత్వమిది అని అన్నారు. ఇటువంటి చేతకాని ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలను కోరారు. ఎప్పుడు అభివృద్ధిని కాంక్షించే నారా చంద్రబాబు నాయుడు పరిపాలన రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమని అన్నారు. ఈ రాక్షస పాలనకు అంతం పలికేందుకు తెదేపా జనసేన బీజేపీ పార్టీలు రాష్ట్ర హితం కోసం కలిశాయని, ప్రజలందరు ఆశీర్వదించి, మే 13న జరగబోవు ఎన్నికలలో ఎన్డీయే కూటమి కి మద్దతు తెలిపి సైకిల్ గుర్తు కు ఓటు వేసి తద్వారా నరేంద్ర మోడీని ప్రధానమంత్రి, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్చూరు వైసీపీ ఖేల్ కతం

- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు (చైతన్యరథం): వైసీపీకి భారీ షాక్ తగిలింది. దీంతో ఆ పార్టీ పర్చూరు నియోజకవర్గంలో ఖేల్ కతం అయ్యే పరిస్థితి కనిపిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. గత నెల రోజులుగా పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వైసీపీ నేతలు కార్యకర్తలు రాజకీయాల కతీతంగా ఎమ్మెల్యే ఏలూరికి జై కొడుతున్నారు. ఎక్కడకక్కడ నాయకులు ఎమ్మెల్యే ఏలూరి వెంట కలిసి నడిచేందుకు కదం తొక్కుతున్నారు. ముఖ్య నేతలు అంతా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో వైసీపీ క్యాడర్ దిక్కుతోచని స్థితిలో పడింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో వైసీపీ కార్యకర్తలంతా పెద్ద ఎత్తున టీడీపీలోకి వలస బాట పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం పర్చూరు చరిత్రలో నిలిచిపోతుంది. 70 ఏళ్ల స్వాతంత్ర్యంలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే ఏలూరి ఐదేళ్లలో చేసి చూపించి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, రెడ్డి సామాజిక వర్గీయులు ఎమ్మెల్యే ఏలూరి వెంట కలిసి నడుస్తున్నారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి బీసీ వర్గాలు మత్స్యకారులు ఆ పార్టీలో కీలక భూమిక



పోషిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ప్రజా కూటమి పొత్తుల్లో భాగంగా జనసేన తోపాటు కాపు నేతలంతా ఏలూరికి పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి, సేవా కార్యక్రమాలు సహృదయంతో ప్రజలంతా ముక్తకంఠంతో ఏలూరికి జై కొడుతున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అరాచక జగన్ పాలనకు విసిగివేసారిన ప్రజలంతా తెలుగుదేశంలో చేరడంతో చేరికలపర్వం మరోవైపు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు విజనరీ అనుభవం పాలనదక్షత ఏలూరికి మరో మైలురాయన్నారు.

**కదిలొచ్చిన చిన్నగంజాం...**

అభివృద్ధి ప్రదాత... సేవా తత్పరుడు... అన్నదాతల ఆప్తుడు... ఎమ్మెల్యే ఏలూరి వెంట నడిచేందుకు చిన్నగంజాం మండలం వైసిపి క్యాడర్ కదిలొచ్చింది. వందలాది వాహనాలతో చిన్నగంజాం నుంచి మార్టూరు వరకు కొనసాగిన వాహన శ్రేణి పర్చూరు నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోతుంది.

## టీడీపీలోకి 55 కుటుంబాలు

**కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి**



చిత్తూరు చైతన్యరథం: పలమనేరు మండలం పెంగరగంట, ఇంది రానాగర్, తావడప్పాలి, మొరం, కురప్పల్లి గ్రామాలకు చెందిన 55 కుటుంబాలు వారు శుక్రవారం మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పలమనేరు మండలంల్లో టీడీపీ బలోపేతం అవుతోందన్నారు.వైసీపీ అరాచక పాలనతో విసిగిపోయి పెద్దఎత్తున టీడీపీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నట్లు తెలిపారు. టీడీపీ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీలు చేరిన వారిలో పెంగరగంట వైస్ సర్పంచ్ ఈశ్వరి రాము, ఎం.పి.టి.సి సుబ్రమణ్యం, వార్డు మెంబర్లు,పవిత్ర వెంకటేష్ నాగరాజు, తావడపల్లి వాలంటర్ ధనలక్ష్మీ తోపాటు పెంగరగంట, ఇందిరానగర్, ముసలమడుగు, కోతిగుట్ట, గ్రామాలకు చెందిన వారు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి ప్రధాన కార్యదర్శి గణేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

**- పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో బీటెక్ రవి**



పులివెందుల (చైతన్యరథం): ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పులివెందుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బిటెక్‌రవి) ప్రజలకు తెలియజేశారు. పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలోభాగంగా... పులివెందుల మున్సిపాలిటీలో రాజీవ్ గాంధీ నగర్ రాజారెడ్డి కాలనీలలో తొండూరు మండలంలోని మదురు గ్రామం, వేముల మండలంలోని వీ.కొత్తపల్లి గ్రామం వేంపల్లి మండలం అల్లిరెడ్డిపల్లె తువ్వపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక ప్రజలతో ముచ్చటించిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ, జనసే, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే... మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల రూ.1500, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి రూ.15 వేలు అందించటం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూపేష్‌రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను స్థానికుడనని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని బీటెక్ రవి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## భూమా అఖిలప్రియ సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలోకి చేలిక

ఆళ్లగడ్డ చైతన్యరథం: ప్రజల సంక్షేమం, ఆశలు నెరవేరాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం రుద్రవరం మండలం భూ నాగిరెడ్డి పల్లె



చెందిన గంగుల పృథ్వి రాజారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రాజు, రవి, నరసింహ, చిన్న ఓబన్న, శ్రీను, పెద్ద ఓబులేసు, సుధాకర్, విజయ్, దొన్నిపాడు ఒక్కేన్న, గోసిపాతుల నరసింహ, వీరి అనుచర వర్గం 50 కుటుంబాలు ఆళ్లగడ్డ భూమా అఖిలప్రియ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ప్రకాష్ రెడ్డి.. రాప్తాడులో నీ పార్టీ ఎక్కడుందో వెతుక్కో

**నీ దుకాణం సర్దే టైం వచ్చింది: మాజీ మంత్రి పరిటాల సునీత - వైసీపీలో నుంచి టీడీపీలోకి భారీగా వలసలు**



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ త్వరలో ఖాళీ అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రతి రోజు వైసీపీ నాయకులు తమ పార్టీలోకి వస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. తాజాగా రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ, ఇంది రమ్మ కాలనీ, కళాకారుల కాలనీలనుంచి 35కుటుంబాల వారు, ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన 8కుటుంబాలు, అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీకి చెందిన 8కుటుంబాల వారు కూడా టీడీపీలో చేరారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి అహ్వానించారు. మొత్తం 52కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల దౌర్జన్యాలతో సొంత పార్టీ వారు కూడా విసిగి పోయారన్నారు. నమ్మి ప్రకాష్‌రెడ్డిని గెలిపిస్తే వారినే ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అందుకే వారంతా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. అసలు రాప్తాడులో వైసీపీ ఎక్కడ ఉందో వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



**- ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించండి**

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టీడీపీ యువనేత అక్షింతల కృష్ణా యాదవ్ వినతి**

తిరుపతి (చైతన్యరథం): తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణాయాదవ్ వినతి పత్రం అందజేశారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి చేరుకున్న రాష్ట్ర ఎన్నిక ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాను శుక్రవారం రేణిగుంట విమానాశ్రయం నందు కలిసిన కృష్ణా యాదవ్... పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణాయాదవ్ మాట్లాడుతూ... తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎన్నికల అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం జరుగుతోందని అన్నారు. గతంలో తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా అధికార వైసీపీ నాయకులు దొంగ ఓట్లతో ఎన్నికలు నిర్వహించారని, అధికారులకు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ముఖ్యంగా శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ వచ్చాకా కుడా అధికారులు అధికార పార్టీ ఎమ్మెల్యేకు సహకరించడం జరుతోందని అన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు నామినేషన్లు చెల్లకుండా అధికారులు చేయడం తెలిసిందేనని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టికి సహకరిస్తున్న అధికారులను నియోజకవర్గం నుండి వెంటనే బదిలీ చేయాలని అక్షింతల కృష్ణా యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల తెలుగుయువత అధ్యక్షుడు మొదలియార్ బాలాజీ, తెలుగునెట్ ప్రొఫెషనల్ వింగ్ నేత లోకేష్, తెలుగు యువత నాయకులు నాగరాజురెడ్డి, పవన్, సురేష్ యాదవ్, వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి 50 కుటుంబాల టీడీపీలో చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా**

**- చేరికలు, వలసలతో పార్టీ బలోపేతం**



మదనపల్లె చైతన్యరథం: మదనపల్లె పట్టణంలోని 32వ వార్డుకు చెందిన 50 వైసీపీ కుటుంబాలు శుక్రవారం కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కాగా స్థానిక సుభాష్ రోడ్డులోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలోని నిమ్మనపల్లె, రామసముద్రం, మదనపల్లె మండలాల్లో టీడీపీ బలోపేతం అవుతోందన్నారు. ముఖ్యంగా వలసలు, చేరికలు ఎక్కువైనట్లు చెప్పారు. వందలాదిగా స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. వైసీపీ నుంచి పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వైసీపీ అరాచక, ప్రజా వ్యతిరేక పాలనతో విసిగిపోయి టీడీపీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో గతంలో 60వేల ఓట్లు టీడీపీకి ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య లక్షా పదివేలకు చేరిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి టీడీపీ అధినేత చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. 2024 ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపుతానంటూ ఆయన స్పష్టం చేశారు. అయితే షాజహాన్ బాషా వ్యక్తిత్వం, పరిపాలనా విధానం నచ్చి.. మెచ్చి టీడీపీలో చేరినట్లు ప్రజలు చెప్పారు. ఈక్రమంలో పార్టీని బలోపేతం చేస్తూ.. షాజహాన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు.

# ప్రజల్లో నమ్మకం కోల్పోయిన వైసీపీ

***- రోజు రోజుకు టీడీపీకి పెరుగుతున్న ఆదరణ***

కడప (చైతన్యరథం): ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం రోజు రోజుకు నమ్మకం కోల్పోతుందని... జగన్ చెప్పిన మాటలకు చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేకుపోవడంతో ప్రజలు వైసీపీని నమ్మడం లేదని కడప పార్లమెంట్ టీడీపీ కూటమి అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం కొండాపురం మండలం ఉన్నికాయలపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు శుక్రవారం టీడీపీలో చేరాయి. వారికి భూపేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సర్వనాశనం అయ్యారని, అభివృద్ధి లేదు... ఆదాయం లేదు... దోచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయగలిగిన సత్తా ఒక్క టీడీపీకి మాత్రమే ఉందని ప్రజలు భావిస్తున్నారని కాబట్టే తమను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భూపేష్ సుబ్బరామిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మద్యనిషేధం పేరుతో లక్ష కోట్లు దోపిడి



- దోచుకున్న డబ్బును ఎన్నికలలో పంచేందుకు కంటైనర్‌లో తరలింపు
- మండిపడ్డ టీడీపీ నేత బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): మద్యనిషేధం పేరుతో జగన్ లక్ష కోట్లు దోచుకున్నారని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు ఆరోపించారు. దోచుకోవడం కోసమే మద్యం దుకాణాల వద్ద డిజిటల్ పేమెంట్లు లేకుండా చేశారని అన్నారు. గతంలో మద్యం ఎలుకలు తాగేశాయన్న వార్తలు కూడా దోపిడీలో భాగమే అని తెలిపారు. మద్యనిషేధం అని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పి ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు.జగన్ సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరి ఉన్నారని ఇటీవల వింటున్న లిక్కర్ స్కామ్ కంటే పెద్ద స్కామ్ ఆంధ్రప్రదేశ్ లో ఉందని అన్నారు.జె బ్రాండ్ల కల్తీ మద్యం అమ్మకాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం వల్ల అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు.మద్యంలో దోచుకున్న డబ్బును ఎన్నికలలో పంచేందుకు ఇటీవల కంటైనర్ ద్వారా తరలించారని సత్యానందరావు అన్నారు. ఈకార్యక్రమంలో కుడుప కృష్ణమూర్తి, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, ముత్తాబత్తుల రాజు,కప్పల సునీల్ మొదలగువారు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ సునామీలో

# జగన్ కొట్టుకుపోవడం ఖాయం

– చిలకలూరిపేట, లింగారావుపాలెం వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



చిలకలూరిపేట (చైతన్యరథం): సభ పెట్టిన ప్రతిచోట జనసంద్రాన్ని తలపిస్తోన్న చంద్రబాబు, పవన్ సునామీ దెబ్బకు జగన్, వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. తమ అభిమాన నేతలపై ప్రజల్లో ఉన్న ఆదరణ, వైకాపా, జగన్‌రెడ్డి పాలనపై గూడుకట్టుకునిపోయిన వ్యతిరేకతకూ అవి సంకేతాలని స్పష్టం చేశారు ప్రత్తిపాటి. అందుకే రోజు విడిచి రోజు అధికార పార్టీని వీడే వారి సంఖ్య పెరుగుతోందన్నారాయన. యడ్లపాడు మండలం లింగారావుపాలెం ఎంపీటీసీ సభ్యుడు తోకల వీరరాఘవయ్య, వైసీపీ సీనియర్ నాయకుడు నంబూరు శివరామకృష్ణ, సొంటినేని అనిల్ ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. లింగారావుపాలెంలో ప్రత్తిపాటి నిర్వహించిన తెలుగుదేశం ఎన్నికల శంఖారావం, సూపర్ సిక్స్ పథకాలపై ప్రచార కార్యక్రమంలో వారంతా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో జరిగిన మరో కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశంలో చేరారు. చిలకలూరిపేటకు చెందిన మటన్ భాషు కుమారుడు, గెట్ ఫిట్ జిమ్ నిర్వాహకుడు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో 16 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ముఖ్యమంత్రి జగన్ మేమంతా సిద్ధం సభలకు జనం ఎందుకు మొహం చాటేస్తున్నారో, చంద్రబాబు, పవన్ సభలకు ఎందుకు పోటెత్తుతున్నారో జగన్ ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని, కూటమి గెలుపును ఎవరు ఆపలేరన్నారు ప్రత్తిపాటి.

## అధికారంలోకి రాగానే మద్యమే పరమావధిగా అమ్మించిన ఘనత జగన్‌రెడ్డిదే

- కూటమి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్
- మహిళలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్



పెడన (చైతన్యరథం): మహిళలకు అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి రాగానే మద్యమే పరమావధిగా వీధివీధిన అమ్మించ్చిన ఘనత జగన్‌రెడ్డిదేనని కాగిత కృష్ణ ప్రసాద్ ఆరోపించారు. నియోజకవర్గం కృత్తివెన్ను మండలం, పంచాయతీలో పెడన నియోజక వర్గం జనసేన - బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో వైసీపీ ముఖ్యమంత్రి గొప్ప పరిపాలన చేస్తాను ఒక్కసారి అవకాశం ఇవ్వండని చెప్పి అధికారంలోకి వచ్చి మద్యం తో లక్షల కోట్లు గుంజుకున్న వైనం ప్రజలకు అర్థమైంది. నాసిరకం మద్యాన్ని అందించి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న ఈ ముఖ్యమంత్రిని ప్రజలు సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాగిత అన్నారు ..అధికారంలోకి రాకముందు మద్యపానం నిషేధం చేస్తానని మహిళలకు అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి రాగానే మద్యమే పరమావధిగా వీధివీధిన అమ్మించ్చి ఆన్లైన్ ఎకౌంటు లేకుండా తన సొంత తాడేపల్లి హౌస్ కి జమ అయ్యే విధంగా లక్షల కోట్లు గుంజుకున్నారు ఈ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కాగిత అన్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా అక్రమంగా దోపిడీలు చేసి వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేసి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డిది అని కాగిత అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా బందరు పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాల శౌరి గుర్తు గ్లాస్ గుర్తు, గ్లాసు గుర్తుపై ఓటు వేసి అలాగే పెడన నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ తెలుగుదేశం అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నాను.. నా ఎన్నికల గుర్తు సైకిల్ అని సైకిల్ గుర్తుపై ఓటు వేసి బందరు పార్లమెంటుకు బాలశౌరిని, పెడన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నానన్నారు. రానున్న ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమే అని గంటపదంగా చెబుతున్నానని కాగిత చెప్పారు. పార్టీల శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ - జనసేన - బిజెపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొని బ్రహ్మరథం పట్టారు..

## ఏలూరులో నాయీబ్రాహ్మణ సాధికార సమితి మహాసభ

- పాల్గొన్న టీడీపీ ముఖ్య నాయకులు



ఏలూరు (చైతన్యరథం): పట్టణం, గ్రాండ్ కృష్ణ కన్వెషన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నాయీ బ్రాహ్మణ సాధికార సమితి మహాసభలో ఏలూరు నియోజక వర్గం ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణ(చంటి), చింతలపూడి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ బాబు, దెందులూరు నియోజకవర్గం ఉమ్మడి పార్టీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ కుమార్తె నవ్య , జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి గంటసాల వెంకట లక్ష్మి , స్థానిక ముఖ్య నాయకులు, వివిధ హోదాలో ఉన్న నాయీ బ్రాహ్మణ సోదర సోదరీమణులు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలతో మన ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్ కలిసి పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే స్కూల్ టీడీపీది... బూతులు తిట్టే స్కూల్ జగన్ ది

- టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ప్రజలు
- 8వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ, కేశినేని శ్రీదేవి



విజయవాడ తూర్పు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి చేసే స్కూల్ అని, వైఎస్సార్సీపీ అంటే గంజాయి వ్యాపారం, బూతులు తిట్టే స్కూల్ అని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ గాయత్రినగర్, పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డు,త్రిబుల్ ఎస్ ఇడ్లి సెంటర్ ప్రాంతాల్లో కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, కేశినేని శివనాథ్ చెల్లెలు కేశినేని శ్రీదేవి జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ సభ్యులను బూతులు తిట్టడం, వాటిని విని జగన్మోహన్రెడ్డి నవ్వడం తప్ప ఏమీ లేదన్నారు. ప్రజలకు తాగునీటిని కూడా అందించలేని దుస్థితిలో ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టలేని పరిస్థితిలో ఉందని, కేశినేని శివనాథ్ మాత్రం తన సొంత నిధులతో ప్రతి రోజూ అన్న క్యాంటీనన్ను నిర్వహిస్తూ పేదల ఆకలిని తీరుస్తున్నారని చెప్పారు. టీడీపీ కార్యకర్త అంటే నిజాలు చెబుతారని ప్రజలు తెల్సుకున్నారన్నారు. గత టీడీపీ హయంలో 2320 కోట్ల రూపాయలతో తూర్పు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అని చెప్పే వైఎస్సార్సీపీ నాయకులు తూర్పు నియోజకవర్గంలో ఒక్క ఎస్సీ కమ్యూనిటీ భవనం అయినా నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు. టీడీపీ అంటేనే అభివృద్ధి స్కూల్ అని, వైఎస్సార్సీపీ అంటే గంజాయి వ్యాపారం, బూతులు తిట్టే స్కూల్ అని అన్నారు.

కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ.. అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా జగన్మోహన్రెడ్డి పాలన ఉందన్నారు. ఇంటి, చెత్త పన్నుల రూపంలో ప్రజల నుంచి ముక్కుపిండి మరీ ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. టవర్ లైన్ రోడ్డును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దగ్గర ఉండి రోడ్డు నిర్మాణం చేయిస్తే తామే ఈ రోడ్డు వేశామని వైఎస్సార్సీపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మద్యపాన నిషేదం చేస్తానని చెప్పి గతంలోఓట్లు అడిగిన జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కల్తీ మద్యం విక్రయిస్తున్నాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ సోదరులు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. జగన్ ప్రతి రక్తం బొట్టులో కక్ష ఉందన్నారు. ప్రజలకు జరిగే అన్యాయాన్ని చూసి తాము సహించలేక రాజకీయాలతో సంబంధం లేకపోయినా తాము టీడీపీ తరుపున ప్రచారం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల మేలు కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని, సంకీర్ణ కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి నాగేశ్వరరావు, చెన్నుపాటి ఉషారాణి, జాస్తి లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, మెరకనపల్లి నాగేశ్వరరావు, తంగిరాల పొలు, దేవపొంగు కృపారావు, నారు రామారావు, కర్రా సురేష్, రమణి, జంతిక నాగేంద్ర, మల్లవరపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- కార్యకర్తలకు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ సూచన



మాచర్ల (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధారు నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మాచర్ల మండలంలో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మాచర్ల రూరల్ మండలంలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డిని అఖండ మెజారిటీ గెలిపించాలని కోరారు. టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. వైసీపీ పునాదులు రక్తపు మడుగుల్లో నుంచి మొదలైందని వివేకా కుమార్తె సునీతరెడ్డి చెప్పిన మాట అక్షర సత్యమన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. పార్టీలోకి చిన్న చిన్న విభేదాలు పక్కనపెట్టి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ధారునాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరస్వామి యాదవ్, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సాంబశివరావు మరియు తదితరులు ఉన్నారు.

## మద్యం మాఫియాతో లక్ష కోట్లకు పైగా కొల్లగొట్టిన "జే గ్యాంగ్"

- నాసిరకం మద్యంతో పేదల ఆరోగ్యానికి ముప్పు
- మద్యం అవినీతిలో జైలుకు వెళ్లక తప్పదు
- మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): మద్యపాన నిషేధమని వాగ్దానం చేసిన జగన్ రెడ్డి ప్రజలను మోసం చేసి నాసిరకం మద్యంతో "జే గ్యాంగ్" లక్ష కోట్లకు పైగా కొల్ల గొట్టారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు.

శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నాసిరకం మద్యంతో జగన్ రెడ్డి ఆరోగ్యంతో చెలగాట మాడాలని అన్నారు. నాసిరకం మద్యం తయారీ వ్యాపారులకు 50 వేల కోట్లు సూట్ కేస్ కంపెనీలకు మరో 50 వేల కోట్లు దోచి పెట్టారన్నారు. రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలు దాదాపుగా జగన్ రెడ్డి సన్నిహితులవేనని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి నగదు రూపంలో మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాలు జరుగుతున్నాయని జగన్ అవినీతి కోసమే మద్యం అమ్మకాలు డిజిటల్ చెల్లింపుల ద్వారా జరపలేదన్నారు. నాసిరకం మద్యం సేవించడం వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల మంది మరణించారని, 50 లక్షల మంది అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల పాలయ్యారని అన్నారు. ఏపీ బేవరేజెస్ అన్నా నమస్తే అన్న కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవా రెడ్డి కనుసన్నంలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని విమర్శించారు. మద్య నిషేధం ఎప్పటికీ జరగకుండా జగన్ రెడ్డి కుట్ర చేశారని, మద్యం అమ్మకాల నుండి 25 వేల కోట్ల రూపాయలు రుణాలను మద్యం బాండ్ల ద్వారా కాచేసారన్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను హరించడమే కాక, లక్షలాదిమంది ప్రజలను అనారోగ్య పాలు చేశారు. మద్యం వ్యాపారంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరు జైలుకు వెళ్ళక తప్పదని ఆయన హెచ్చరించారు.

## పిఠాపురంలో టీడీపీ నేత వర్మ ఎన్నికల ప్రచారం



- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని పిలుపు

పిఠాపురం (చైతన్యరథం): పిఠాపురంలో టీడీపీ నేత ఎస్.వి.ఎస్.ఎస్ వర్మ ఎన్నికల ప్రచారం చేపట్టారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. శుక్రవారం గొల్లప్రోలు టౌన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టిన వారు... వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... నియోజక వర్గంలో పవన్ కళ్యాణ్‌ని ఓడించడానికి జగన్‌రెడ్డి ఒక బ్లాక్ మెయి లింగ్ (తూయుత్తు) పన్నాగం చేస్తున్నారని అన్నారు. అధికారులు కూడా తప్పుడు పనులుకు పాల్పడుతూ వైసీపీకి ఊడిగం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని పలు కార్పొరేషన్ బ్యాంకు అధికారులు సైతం వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలిపి వైసీపీకి ఓటు వేస్తే... ఒక ఏడాదిపాటు ఎటువంటి బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పడం దారుణమన్నారు. బకాయిలు ఎప్పుడైనా కట్టాల్సిందేనని, అధికారులు, వైసీపీ నేతలు కుమ్మక్కై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వద్ద జీతాలు తీసుకుంటూ కొంతమంది అధికారులు వైసీపీ నేతలు చెప్పినట్లు నడుచుకోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని వర్మ డిమాండ్ చేశారు.

## కట్టా వెంకట నరసింహారావును పరామర్శించిన టీడీపీ నాయకులు



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఇటీవల కాలంలో అనారోగ్యం చెంది చికిత్స తీసుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శివరామ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు వైవీఎస్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మ వెంకటేష్ యాదవ్ , తిరుమలగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మా మధు, గౌరవరం గ్రామ పార్టీ నాయకులు మీరా హుస్సేన్ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే

# రాష్ట్రానికి మంచి రోజులు

- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- ఐదేళ్లపాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ
- సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన



రాజమండ్రి రూరల్ (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందని, తెలుగుదేశం పార్టీ వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ 18వ డివిజన్‌లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదప్రజలకు అన్ని విధాలా ఆదుకున్నామని, గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జగన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని, ప్రజలను గాలికి వదిలేసి అరాచకాలు అక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా చేశారని వైసీపీ ప్రభుత్వం ధరలు పెంచి సామాన్యులకు బతుకు తెరువు లేకుండా చేశారని పథకాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే వైసీపీ నాయకులు నెలకు ఎంత ఇస్తున్నారు. దొడ్డిదారిన ఎంత లాగేస్తున్నారో ప్రజలు తెలుసుకోవాలని గోరంట్ల అన్నారు. చంద్రబాబునాయుడు పేద, బడుగు,బలహీన వర్గాల వారి కోసమే మేనిఫెస్టోను ప్రకటించారని నేడు చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ కలయిక రాష్ట్ర అభివృద్ధికి,రాష్ట్ర భవిష్యత్తుకు మేలు జరుగుతుందని గోరంట్ల అన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పని చేయాలని, అలాగే కూటమి విజయాన్ని ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోరంట్ల అన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అలాగే ఎంపీ అభ్యర్థిగా పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేయాలని గోరంట్ల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి,రూరల్ మండల అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రూరల్ మండల అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్,18 వార్డు మాజీ కార్పొరేటర్ మానుపాటి తాతారావు, రాష్ట్ర మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి కొయ్యన కుమారి, పిల్లా తనూజ, ముత్తబత్తుల విజయ,ఆళ్ల ఆనందరావు,బీజేపీ నాయకులు భోజరాజు హరి తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జనలా కూటమి గెలుపు

- నరహంతకుడు జగన్ రెడ్డిని సాగనంపుదాం
- కూటమి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీయే కూటమితో మాత్రమే సాకారమవుతుందని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే సమయానికి ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రానికి ఒక గుర్తింపు ఉండేది. అభివృద్ధికి చిరునామాగా, సంక్షేమానికి నిర్వచనంలా రాష్ట్రంలో పాలన సాగేది. కానీ, గత ఐదేళ్ల పాలనంతా దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు, అకృత్యాలు తప్ప ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఉపాధి కల్పించకుండా బటన్ నొక్కుడే ప్రభుత్వ కర్తవ్యం అనేలా వ్యవహరించే మూరు?దు ముఖ్యమంత్రిగా ఉండడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. ఒకవైపు చంద్రబాబు డీఎస్సీతో ఉద్యోగాలు భర్తీ చేయడమే లక్ష్యంగా తొలి సంతకం పెడతానంటుంటే.. ప్రైవేటు సైన్యంలా పని చేసే వాలంటీర్ వ్యవస్థ కోసం తొలి సంతకం పెడతాననడంతోనే ఎవరి విజన్ ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, యువత జీవితాల కోసం చంద్రబాబు ఆలోచిస్తుంటే.. జగన్ రెడ్డి మాత్రం యువతను తన అడుగులకు మడుగులొత్తేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇలాంటి దగాకోరు పాలకులు ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. యువత జీవితాలను చిత్తు చేసి అయినా తన ఆస్తులు పెంచుకోవాలనుకునే జగన్ రెడ్డి లాంటి నాయకుల్ని రాష్ట్రం నుండి తరిమేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమం, సాధికారత అందించడంతో పాటు, సంపద సృష్టి చంద్రబాబు లక్ష్యం. ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టే దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కార్యసిద్ధులై పని చేయాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు.

# ప్రజల మద్దతు ఎన్డీయే కూటమికే

- మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషిచేద్దాం
- ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో వెల్లడించిన యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని ఏబీ కన్వెన్షన్‌లో గత రాత్రి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల సమన్వయ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలువైపుల నుంచి మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సమవేశంలో ముఖ్య అతిథులుగా టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. మూడు పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి, దుర్మార్గ పాలనకు చరమగీతం పడాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ఎన్నికలు పూర్తయ్యే వరకు నిరంతరం కష్టపడి పనిచేయాలని కోరారు. యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అప్పటి వరకు సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్‌గా పిలువబడిన రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ అరాచక పాలనలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు తరలిపోయాయని ఆరోపించారు. నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగడాలు పెరిగిపోయాయని, అన్యాయాన్ని ప్రశ్నించే వారిపై దౌర్జన్యాలకు దిగుతూ పోలీసు కేసులతో వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళికతో గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యలు తీర్చటంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన పేదలను గుర్తించి 15 వేల మందికి ఇంటి స్థలాలు అందజేస్తాని అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు రాబోయే రోజుల్లో మంచి గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

## సెంట్రల్ నియోజకవర్గ
# యువత ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర

- బొండా ఉమామహేశ్వరరావు, బొలిశెట్టివంశీకృష్ణ, బొండా రవితేజ



**విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ యువత అధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు సెంట్రల్ నియోజకవర్గంలోని పాత బస్టాండ్ దగ్గర నుండి ఏలూరు రోడ్డు,లెనిన్ సెంటర్,బీసెంట్ రోడ్డు వరకు యువ నాయకులు బొండా సిద్ధార్థ, బొండా రవితేజ అధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సభకి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు,జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బొండా ఉమామహేశ్వర, జనసేన సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టివంశీకృష్ణ, యువ నాయకులు బొండా రవితేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన యువత భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ యువతకు భారత దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా విద్య ఉపాధి అవకాశాలు కల్పించినదని చెప్పారు.
ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సాఫ్ట్వేర్ రంగంలో విప్లవం అనేక యూనివర్సిటీలో తీసుకొని వచ్చి హైదరాబాదు నగరానికి ధీటుగా సైబరాబాద్ నగరాన్ని నిర్మించి ప్రపంచ పటములో హైదరాబాదుకు సాఫ్ట్వేర్ హబ్‌గా గుర్తింపును ఇచ్చారన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ భృతి లేక యువకులు విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగులు విలవిలలాడుతున్నారు.. ఈరోజు సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన యువత భారీ ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొన్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మరలా చంద్రన్న ప్రభుత్వం రావాలి విద్యార్థుల విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలు బాగుపడాలి అని పిలుపునిచ్చారు. తాను సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో పర్యటించినప్పుడు యువతీ యువకులు,ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడే రావాలని సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ఉమా ఎమ్మెల్యేగా రావాలి అని,ఎంపీగా కేశినేని శివనాథ్ (చిన్ని)రావాలని చెప్పారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, నవనీతం సాంబశివరావు, గొట్టుముక్కల రఘురామరాజు, ఆలపాటి రాము, దుర్గారావు, కోట పాల్గొన్నారు.

## ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీ కూటమి విజయం ఖాయం

- మాచర్లలో జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఎన్నికల ప్రచారం



**మాచర్ల (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీ కూటమి విజయం సాధించడం ఖాయమని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్యానిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం దుర్గి మండలం ఓబులేసుని పల్లె గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో జగన్ ఇంటికే పరిమితం కానున్నా రని, నియోజకవర్గంలో పిన్నెల్లి అరాచకాలకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. జగన్ ఐదేళ్ల పరిపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్ మిలాప్ ఐక్యమత్యానికి, మత సామరస్యానికి ప్రతీక : కేశినేని చిన్ని



- ఎన్టీఆర్ భవన్ లో ఈద్ మిలాప్ కార్యక్రమం

విజయవాడ (చైతన్యరథం) : ప్రతి మనిషి తన జీవితంలో ఉత్తమ మానవుడిగా మారాలనేది రంజాన్ మాసం ఉద్దేశమని, రంజాన్ పండగ తర్వాత నిర్వహించే ఈద్ మిలాప్ మత సామరస్యానికి, ఐక్యమత్యానికి ప్రతీక అని జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా ఆధ్వర్యంలో ఈద్ మిలప్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేశినేని శివనాథ్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కలిసి హాజరైయ్యారు. రంజాన్ మాసంలో పలు సేవా కార్యక్రమాలు చేసిన ముస్లిం యువకులు, నాయకులను కేశినేని శివనాథ్ సన్మానించారు. రంజాన్ మాసంలో పలు సేవా కార్యక్రమాలు చేసిన ముస్లిం యువకులు, నాయకులను కేశినేని శివనాథ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మౌలానా మగ్బుల్ నద్వీ తన ఆధ్యాత్మిక ప్రసంగం అనంతరం కేశినేని శివనాథ్‌కి ఖురాన్ గ్రంథం బహుకరించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ మౌలానా మగ్బుల్ నద్వీ ప్రసంగం వినటం తన అదృష్టం అన్నారు.

## మద్యపాన నిషేధం పేరుతో జగన్‌రెడ్డి లక్ష కోట్ల లూటీ

- ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలి
- డిమాండ్ చేసిన ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ



**ఒంగోలు (చైతన్యరథం):** మద్యపాన నిషేధం పేరుతో జగన్‌రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళసూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలకు వైసీపీ నాయకులు తరలించారు అని విమర్శించారు. మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టింది నిజం కాదా? అని నిలదీశారు. మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... నేటికీ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం... ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ ఎక్కడా తగ్గిన దాఖలాలు లేవన్నారు. జగన్‌రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారని, జగన్ హయాంలో మద్యం బ్లాక్ మార్కెట్‌లో విచ్చలవిడిగా సరఫరా అవుతోందన్నారు. ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని, ఎన్నికల సమయంలో అక్రమంగా వైసీపీ అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించారని అన్నారు. ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డిని విధుల నుంచి తొలగించాలని నూకసాని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీ నేతలు మాట్లాడుతూ... మద్యపాన నిషేధంతో జగన్ లక్ష కోట్లు లూటీ చేశారు అని మండిపడ్డారు.

## టీడీపీ ప్రచారరథంపై దాడి దుర్మార్గం

- ఖండించిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి (చైతన్యరథం):** ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం ఏల్చూరులో టీడీపీ ప్రచార రథాన్ని వైసీపీ గుండాలు అడ్డుకొని ధ్వంసం చేయడంతోపాటు డ్రైవర్ పై దాడికి పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ వ్యాఖ్యానించారు. అమరావతిలో అయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నా ఎన్నికల సంఘం చూసిచూడనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. కొంత మంది పోలీసులు సైతం అధికార పార్టీకి ఇంకా ఊడిగం చేస్తున్నారని, వైసీపీ నాయకుల ఏం చేసిన కనీసం చర్యలు తీసుకోకపోవడం బాధకారమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రచార రథంపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. వాలంటీర్లకు రూ.10వేలు పెంచుతామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటనపై వైసీపీ నేతలు ఎందుకు అంతలా ఉలికిపాటుకు గురౌతున్నారని పాతర్ల ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను తొలగిస్తుందనే విషప్రచారానికి ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల తెర తీయడం దారుణమన్నారు. వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని... వాలంటీర్ల ముసుగులో వైసీపీకి ఊడిగం చేసేవారిని ఉపేక్షించేది లేదన్నారు. జగన్ చెప్పినట్లు నడుచుకుంటున్న కొంత మంది అధికారులు రాబోయే రోజుల్లో అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాతర్ల రమేష్ హెచ్చరించారు.

## ఓటమి భయంతోనే ప్రతిపక్షాల ఫోన్లు ట్యాపింగ్

- తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే అధికార పార్టీ కుట్ర
- సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- డిమాండ్ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు (చైతన్యరథం):** ఏపీలో ప్రతిపక్ష నేతల ఫోన్లను వైసీపీ ప్రభుత్వం ట్యాపింగ్, హ్యాకింగ్‌కి చేస్తుందనే విషయం మరోసారి బహిర్గతమైందని, ఇదే విషయమే తాము ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం మాత్రం శూన్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్‌కు గురికాకుండా చూసుకోవాలని ప్రముఖ ఆపిల్ సంస్థ అలెర్ట్ నోటిఫికేషన్ పంపిందంటే రాష్ట్రంలో ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ హ్యాకింగ్, ట్యాపింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆపిల్ సంస్థ సెక్యూరిటీ అలెర్ట్ పంపిందని, ఇలాంటి సందేశాలే లోకేష్‌కి 2024 మార్చిలో సైతం వచ్చాయని తెలిపారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేయిస్తున్నారని, తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపిస్తూ అధికార పార్టీ కుట్రలకు పాల్పడుతోందని మన్నవ ఆరోపించారు. జగన్ పాలనలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు పాలకపక్షం అడుగులకు మడుగులొత్తుతున్నారని, ముఖ్యమంత్రి మెప్పుకోసం ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చవకబారుగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. గుర్తుతెలియని ఏజెన్సీల ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల సాయంతో లోకేష్ ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు ఐ ఫోన్ సంస్థ నుంచి లోకేష్‌కు ఈ మెయిల్ రావడంపై ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? అని ప్రశ్నించారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాసేవలో ఉండవలసిన అధికారులు పాలకుల సేవలో తరించడం దారుణమన్నారు.

ఫోన్ ట్యాపింగ్‌పై సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి, జవర్‌హరెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిలు వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో అధికారపార్టీకి అనుంగులుగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని... ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపించి దోషుల్ని శిక్షించాలని మన్నవ మోహనకృష్ణ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.


ఏపిలో
ఫోన్ ట్యాపింగ్
నిజం
threat-notifications@apple.com
Urgent security alert for
@gmail.com.
Apple is contacting you at this phone number because it is listed as a recovery number for Apple ID @gmail.com. Apple sent an urgent security alert to the email addresses and primary phone number associated with that Apple ID. If you have not already seen the security alert, please check those addresses or ask the owner of that Apple ID to check the phone number and email addresses associated with their Apple ID for more information.
ఫోన్ ట్యాపింగ్
జరుగుతుందంటూ,
నారా లోకేష్‌కు
సెక్యూరిటీ అలెర్ట్ పంపిన
ఆపిల్ సంస్థ
ఎందుకు జగన్,
ఇంతకు
దిగజారిపోయావ్?

# జగనాసుర వధ



## ఇక 30 రోజులే!

- ముహూర్తం: మే 13 తేదీ
- సమయం: ఉదయం 7 గంటల నుంచి
  సాయంత్రం 5 గంటల వరకు
- వేదిక: అన్ని పోలింగ్ స్టేషన్లు
- పేదల బతుకు నాశనం చేసిన...
- ప్రజల జీవితాలు ఛిద్రం చేసిన....
- తప్పుడు హామీలతో మోసం చేసిన....
- యువత భవిష్యత్ నాశనం చేసిన....
- అన్ని వర్గాలను అంధకారంలోకి నెట్టేసిన..
- అవినీతి, అసమర్థ, అరాచక, దోపిడీ,
  విధ్వంస పాలనకు ముగింపు పలుకుదాం.
- మీ ఓటుతో వేటు వేసి
  జగనాసుర వధ చేద్దాం.
- చీకట్లు తరిమేద్దాం.....
  ధర్మాన్ని గెలిపిద్దాం..
  రాష్ట్రాన్ని నిలబెడదాం.

గుర్తుపెట్టుకోండి

## ఇక 30 రోజులే!!

**జై ఆంధ్ర ప్రదేశ్.... జయహో ఆంధ్ర ప్రదేశ్**